జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




2024 ఎన్నికల స్పెషల్

## జగన్ ఐదేళ్లపాలనలో మెరుపుల కంటే

# మరకలే ఎక్కువ

● జగన్ పాలన- సమగ్ర అంశాలపై విశ్లేషణ

(పిపిఎన్ ప్రసాద్)

జగన్ సర్కార్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన అంశాల్లో కీలకమైనవి.. మూడు భాగాలుగా విభజిస్తే.. సంస్కరణలు.. వ్యక్తిగత అంశాలు.. రాష్ట్ర అంశాలు. ఈ ఏడాది ఎన్నికల జరిగే అవకాశం నేపథ్యంలో పురోగతి ఫలితాలు పై ఒక విశ్లేషణ.

### 1. సంస్కరణలు:

**నాడు నేడు:** బడుల ఆధునీకరణ ఆంగ్ల మాధ్యమం లో బోధన వలన సానుకూలత ఉంది అయితే ఉపాధ్యాయుల నియామకం చేపట్టి దశలవారీగా ఆంగ్ల మాధ్యమం లో విద్యా బోధన చేపట్టి ఉంటే.. భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలు ఉండేవి. బడుల విలీనం పెద్ద మైనస్. నాడునేడు ఽ అమ్మఒడి వలన ఆమేరకు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగిన దాఖలాలు లేవు. సచివాలయాలు: పని తక్కువ ఖర్చు ఎక్కువ 70 వేల మంది ఉద్యోగుల రెగ్యులర్ . ఇంత వ్యవస్థ ఉండి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు ఇవ్వడానికి ఆరు నెలలు ఆగాల్సిరావడం ప్రధాన లోపం. పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం చేసి సర్పంచుల అధికారాలకు కత్తెర వేసి న్యాయస్థానంలో వెనక్కి తీసుకుంది. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు పక్కదోవ పట్టించడం గ్రామాల అభివృద్ధి కి బాగా నష్టం. వాలంటీర్లు: పింఛన్లు ఇంటింటికీ పంచడానికి ఉపయోగం మిగతా పెద్దగా ఉపయోగం లేదు అంతమంది అవసరం లేదు పార్టీకి వీరి వలన ఉపయోగం కానీ వీరికి పార్టీ వలన ఉపయోగం లేదు. 2 లక్షల మంది యువత కేవలం 5 వేలు వేతనంతో ఎదుగుబొదుగు లేక నష్టపోయింది. రైతు భరోసా కేంద్రాలు: రైతులకు కొంత లబ్ది కొంత ఉంది కానీ ప్రచారం చేసినంత లేదు. ఆర్భాటం జాస్తి. ధాన్యం కొనుగోలు డబ్బు సకాలంలో ఇవ్వకపోవడం మైనస్. భూ హక్కు భూ రక్ష: 1.26 కోట్ల హెక్టార్లలో రీ సర్వే లక్ష్యం ఆ మేరకు వేగంగా కదలడం లేదు. ప్రధాన లక్ష్యాల్లో ఒకటి అయిన ప్రభుత్వపరం అయిన భూముల వివరాలు లేవు. న్యాయస్థానం ఆశ్రయించే అవకాశం లేకపోవడం వలన భూ యజమానులకు భారీ ప్రమాదం పొంచి ఉంది జిల్లాల పెంపు: ఇచ్చిన మాట ప్రకారం పెంచారు. అయితే వివాదాలు ఎక్కువ అవడంతో ఆశించిన సానుకూలత లేదు. ఓవైపు రాష్ట్ర అంశంలో పరిపాలన వికేంద్రీకరణ అని ప్రచారం చేస్తూ, జిల్లాల అంశంలో ఒకే చోట కార్యాలయాలు అన్నీ ఉండేలా, ఇంటిగ్రేటెడ్ నిర్మాణాలు అనేది ద్వంద్వ వైఖరి. కనీసం భవనాలు కూడా నిర్మాణాలు కూడా లేవు. టిడ్కో ఇళ్ళు : ప్రస్తుతం ఇచ్చింది 40 వేలు. ఇవ్వాల్సింది 2.20 లక్షలు. రూపాయికి అన్నారు. ఏమైందో తెలియదు. ఓటిఎస్ , లే అవుట్ ఽ క్రమబద్ధీకరణ: ఈ మూడూ డిజాస్టర్ విధానాలు అయ్యాయి. జగన్ పై జనానికి విశ్వసనీయత కొరవడటమే వైఫల్యాలనికి కారణం. మోటార్లకు మీటర్లు: రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల రైతుల మోటార్లకు మీటర్లు లక్ష్యం. రైతులు ముందు బిల్లు చెల్లించాలి. ఆ తర్వాత ప్రభుత్వం రైతులకు ఇస్తుంది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితుల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి నిధులు సర్దుబాటు కావడం లేదు. మరి రైతులకు బిల్లులు చెల్లింపులు అంటే కష్టమే. విద్యా దీవెన: ఫీజు రీయింబర్స్మెంట్ పాతది. అయినా ప్రచారం ఘనం. చెల్లించే విధానం భిన్నం. ఓట్ల కోసం విద్యాసంస్థలకు సిబ్బందికి నరకయాతన విధానం. మళ్ళీ జగన్ వస్తే సగం విద్యాసంస్థలు మూతపడతాయి. బయోమెట్రిక్: మొదట్లో ఉపాధ్యాయులకు మాత్రమే అని అనుకున్నా, ఆ తర్వాత అన్ని శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఫేస్ యాప్ ద్వారా హాజరు. జగన్ తీసుకున్న ధైర్యమైన నిర్ణయం అభినందించక తప్పదు. సుపరిపాలన: కక్ష సాధింపు ప్రత్యర్థి పై కేసులు ఆర్థిక మూలాలను దెబ్బతీయడం విధ్వంసవికేంద్రీకరణ ఇలా అర్థం మార్చారు



### 2. వ్యక్తిగత లబ్ది అంశాలు

**గృహ నిర్మాణం:** లక్ష్యం బారెడు చేరుకుంది బెత్తెడు. పాతిక శాతం పూర్తి అవలేదు. కేంద్రం ఇచ్చే డబ్బును సర్దుబాటు చేసి మీరే కట్టుకోండి అంటూ పురమాయించారు. ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగం కూడా ఇవ్వరు. మెడికల్ కాలేజీలు: లక్ష్యం 17 పూర్తి 5 అందులో మూడు పాతవి అప్గ్రేడ్ చేసినవి. అందులో సగం సీట్లు పేద మధ్యతరగతి వారు భరించేలా లేవు. ప్రచారానికి మాత్రమే బాగుంటుంది. ఉద్యోగుల రెగ్యులర్: రాష్ట్రవ్యాప్తంగా 36 శాఖల్లో ఉన్న 60 వేల మంది ఉద్యోగుల్లో 10 వేల మందికి రెగ్యులర్. 2.6 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఊసే లేదు జీతాల పెంపు కూడా అంతంతమాత్రంగానే. ఏటా ఉద్యోగ కేలండర్: గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువమంది ఆశావహులు ఉండే ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ లేదు. ప్రైవేటు లో కూడా ఉద్యోగ అవకాశాలు తక్కువ. మొత్తంగా యువత భారీగా నష్టపోయినట్లే అనుకోవాలి. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు: మొదట్లో 80 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు అని ప్రకటించినా, ఆ తర్వాత అవి 13 కి చేరాయి. వాటిలో కార్యరూపం దాల్చే అవకాశాలు ఉన్నవి కేవలం 3.

మండలానికి ఒక మహిళ ఇంటర్ కళాశాల జీవో ఇచ్చారు. లెక్చరర్ల నియామకాలు చేపట్టలేదు. అడ్మిషన్లు లేక అగచాట్లు పడుతున్నారు. నియోజకవర్గానికి ఒక పాలిటెక్నిక్, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక నైపుణ్య శిక్షణ కేంద్రం. ఇవి కేవలం మాటలకు పరిమితం. లక్ష్యానికి ఆమడ దూరంలో ఉన్నాయి.

### 3. రాష్ట్ర ప్రయోజన అంశాలు

హోదా విభజన హామీలు పోలవరం: చేతులు ఎత్తేశారు. గత ఎన్నికల ముందు ఇవే ప్రధాన అంశాలుగా మేధావులు విరుచుకుపడ్డారు. ఇప్పుడు మౌనం వహించారు రోడ్డు మ్యాప్ రయ్ రయ్ ఇలా ఐదేళ్ళుగా కామెడీ అయినా, కేంద్ర పరిధిలో ఉన్న జాతీయ రహదారుల నిర్మాణం ఎక్కువగా ఉండటం వలన కొంత కలిసొచ్చింది. రైల్వే సహా కేంద్ర రాష్ట్ర ఉమ్మడి ప్రాజెక్టుల్లో రాష్ట్ర వాటా ఇవ్వలేదు. చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. జిల్లాకో విమానాశ్రయం ఒక కామెడీ. ఓర్వకల్లు కూడా బాబు హయాంలో ఎక్కువగా పూర్తి అయింది కాబట్టి అదొక్కటే ప్రారంభోత్సవం చేసి మమ అనిపించారు. ప్రైవేటు ఉపాధి కల్పనకు అవకాశం ఉన్న పరిశ్రమల అంశంలో జగన్ సర్కార్ వైఫల్యం బాగా కనపడుతుంది. రైతు ప్రభుత్వం అని ప్రచారం చేసినా , జల ప్రాజెక్టుల నిర్మాణంలో పురోగతి అంతంత మాత్రమే. ఇప్పటికి ప్రారంభించినవి కేవలం 5 అయితే రైతు భరోసా కింద చెప్పింది 13500. ఇచ్చింది 7500. సూక్ష్మ సేద్యం ప్రకృతి వ్యవసాయంలో ప్రోత్సాహకాలు కూడా అంతంత్రమాత్రంగానే. ఇక ప్రధానమైనది "మూడు రాజధానులు" ప్రాంతీయ చిచ్చు ద్వారా లబ్ది పొందే ప్రయత్నం చేసినా విఫలం.



## అప్పుడు ఎగబడి ఓటేశారుగా..

# ఇప్పుడేమైంది?

పట్టిసీమ కట్టిన వారికి కృష్ణా గుంటూరు రెండు జిల్లాల్లో కలిపి ఘనంగా నాలుగు సీట్లు అల్లా ఇచ్చారు.. నేడు పొలాలు ఎండబెట్టి నెర్రలు కొట్టిస్తున్న పాలకుడు పాలన యమా రంజుగా వుందా? అమరావతిలో రాజధాని ఏర్పాటు చేస్తే,





దాని పరిధిలో రెండు సీట్లు కూడా వైసీపీ నే గెలిపించారు..నేడు పిచ్చి మొక్కలు మొలిపించిన పాలకుడు పాలన తృప్తిగా వుందా? మొబైల్ క్లస్టర్..అపోలో టైర్స్.. IIT..IISAR.. ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తే ,చిత్తూరు జిల్లాలో ఒక్క సీట్. అదీ కుప్పం లో బాబు గారిని మాత్రం గెలిపించారు. నేటి దోపిడీ చూస్తే అమోఘంగా వుందా? గొల్లాపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి కియా కార్ల కంపెనీ ఏర్పాటు చేసి..సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి..90 సబ్సిడీకి డ్రిప్పరికరాలు ఇస్తే, అనంతపూర్ జిల్లాలో 2 సీట్లు మాత్రం గెలిపించారు. నేడు ఎండుతున్న పంటలకు బిందెలతో నీళ్ళు పోసుకుంటున్న అప్పుడు అయినా జరిగిన పొరపాటు రియలైజ్ అయ్యారా?

మెగా సోలార్ ప్లాంట్..సీడ్ పార్క్ ఏర్పాటు..జైరాజ్ స్టీల్..ఓర్వకల్లు airport.. ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే, కర్నూలు జిల్లాలో ఒక్కటి అంటే ఒక్క సీటు కూడా గెలిపించ లేదు..నేటి పాలన బాగా తృప్తిగా వుందా? పట్టుబట్టి పులివెందులకు కూడా నీరు ఇస్తే , ఆ కడప జిల్లాలో కూడా ఒక్కటి అంటే ఒక్క సీటు కూడా గెలిపించాలని అనుకోలేదు.. మరి నేటి పాలన ఆమోదయోగ్యం గా వుందా? వాస్తవంగా పెద్ద చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధి జరక్కపోయినా.. పట్టుబట్టి 4 స్థానాలలో గెలిపించిన ప్రకాశం ఈసారి మరింత మెరుగైన సంఖ్య నమోదు అవ్వాలి. ఇక నెల్లూరు సరేసరి..సిటీలో జరిగిన అభివృద్ధి. నెల్లూరు సిటీలో జరిగిన అభివృద్ధి కళ్ళ ముందే వున్నా, ఒక్క సీటు కూడా గెలిపించని వారికి నేటి పాలన ఎంత సవ్యంగా వుందో? ఇలాగే పశ్చిమ.. తూర్పు గోదా వరి జిల్లాలు.. విశాఖ..విజయనగరం.. కాకుళం..ఏ ఒక్క జిల్లా అతీతం కాదు. ఇప్పటికైనా ఆనాటి ప్రభుత్వ పాలన.. నాడు అందుబాటులో వున్న నాయకత్వం.. పాలనలో పారదర్శకత.. అధికార వ్యవస్థలో జవాబు దారి తనం.. నేటి పాలనలో నిర్భందం.. అవినీతి..కళ్ళ ముందే కనిపిస్తుంది.. పోల్చి చూడండి.. సరైన నిర్ణయం తీసుకోండి.. ఇది మీ భవిష్యత్తు మీ బిడ్డల భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయం.. రాష్ట్ర భవిష్యత్తు కి సంబంధించిన నిర్ణయం.. ఇప్పటికి జరిగిన నష్టం చాలు.. ఇంకో చారిత్రక తప్పు చేయవద్దు..



- రాజేష్ అప్పసాని



## ఎవరి మమ్మీ హస్బెండ్ జేబులోవి?

- 124సార్లు బటన్ నొక్కింది ఎవరి మమ్మీ హస్బెండ్ జేబులోవి?
- మీ నాయన మేత జేబులోవా??
- 7 లక్షల కోట్ల అప్పుల్ని.. ఎన్ని బటన్లు నొక్కి ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్నారో చెప్పగలరా ?
- పన్నులు, చార్జీలు పెంచడానికి ఎన్ని బటన్లు నొక్కారు ?
- మద్య నిషేధానికి.. బటన్ ఎందుకు నొక్కలేదు ?
- గుంతలు పడిన రోడ్లను వేయడానికి బటన్ ఎందుకు నొక్కలేదు ?
- జాబ్ క్యాలెండర్లు ఇవ్వడానికి బటన్ ఎందుకు నొక్కలేదు ?
- మెగా డీఎస్సీకి బటన్ ఎందుకు నొక్కలేదు ?
- ప్రత్యేక హోదా తేవడానికి, పోలవరం పూర్తిచేయడానికి బటన్ ఎందుకు నొక్కలేదు ?
- కరెంటు చార్జీలు పెంచడానికి, కరెంట్ కోతలకు ఎన్ని బటన్లు నొక్కారు ??
- తెగిపడిన డ్యామ్ గేట్ల రిపేరుకు.. ఎన్ని బటన్లు నొక్కారు ?
- ప్రభుత్వ స్కూళ్ల మూసివేతకు ఎన్ని బటన్లు నొక్కారు?
- ఇలా రాస్తూ పోతే 6093 రాయాలి
- చార్జీలు, పన్నులు పెంచి ప్రభుత్వ స్థలాలు తాకట్టు పెట్టి.. వారం వారం వేలకోట్ల అప్పులు తెచ్చి..
- నువ్వు నొక్కేదేంది బటను ?
- నీ దగ్గర పనిచేసే బంట్రోతు నొక్కలేడా బటను ?
- ఆలోచించు ఆంధ్రుడా..

- ప్రదీప్

# బలిజ/కాపు- రెడ్డిల వైరం వెనుక అసలు కథ

### కమ్మ-కాపుల వైరాన్ని వాడుకున్న వైఎస్

### అంతకుముందు కాపు-కమ్మకు కనిపించని వైరం

### రెడ్లకు కాపులు అడ్డువస్తారనే కాపులను తొక్కేశారా?

(నివాస చక్రవర్తి)

రెడ్డి రాజ్య ఆఖరి పరిపాలకుడైన రాచ వేమారెడ్డి అస్తవ్యస్త పాలన వల్ల, అతడికి కపిలేంద్ర గజపతులను (వడ్డి/వడ్డెర రాజులు) ఎదుర్కోవటం సాధ్యం కాలేదు. పైగా కనీ వినీ ఎరుగని సుంకాలతో ప్రజా కంటకుడిగా పేరు పొందాడు. సవరం ఎల్లయ్య అనే బలిజ నాయకుని భార్య ప్రసవించింది. రాజ భటులు పురిటి పన్ను కట్టమని వేధించారు. ఆ సంగతి తెలిసి, ఎల్లయ్య కోపంతో మండిపడ్డాడు. కోటలోకి వెళ్లి ముత్యాలమ్మ గుడి సమీపంలో రాచవేమారెడ్డిని పొడిచి చంపివేశాడు అని మెకంజీ కైఫేయతు తెలుపుతోంది.

ఈ విధంగా ఆంధ్రదేశ చరిత్రలో 100 సంవత్సరాలు పాలన చేసిన రెడ్డి వంశ పాలన, 1424వ సంవత్సరంలో అంతం అయ్యింది. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెడ్లు రాజకీయంగా బాగా బలపడ్డారు. అలా తమ అధికారం అడ్డంపెట్టుకుని అన్ని రంగాల్లో ఆధిపత్యం చెలాయించారు. వారికి రాజకీయంగా ఎదురే లేకుండా పోయింది. అలాంటి సమయంలో చీ= తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేయటం కుల, మత, ప్రాంతీయ బేధం లేకుండా అన్ని వర్గాలు మద్దతివ్వటంతో కాంగ్రెస్ పార్టీ, అదే విధంగా రెడ్ల ఆధిపత్యం తుడిచిపెట్టుకు పోయింది. రాజ్యాధికారానికి దూరంగా ఉన్న రెడ్లకు, ఈ పరిణామాలు ఎంత మాత్రం రుచించలేదు. ముఖ్యంగా కాపులు అధికంగా ఉన్న ఉభయ గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాల్లో కాపులు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియచేయటం, వారికి ఎంత మాత్రం రుచించలేదు. కమ్మ, కాపు ఐక్యత బలపడితే తమ అధిపత్యానికి అడ్డుకట్ట పడుతుందని భావించారు. అనుకోకుండా వారికి వంగవీటి రంగా రూపంలో మరో బలమైన ప్రత్యర్థి ఎదురయ్యాడు. ఆ తర్వాత అతన్ని పావుగా చేసుకుని, అతని మరణంతో కూడా రాజకీయంగా రెడ్లే లబ్దిపొందారు. విజయవాడలో రెండు కుటుంబాల వైరాన్ని, తమకు అనుకూలంగా మలచుకోవడంలో రాజశేఖర రెడ్డి సఫలమయ్యాడు. అప్పటి వరకు కుల పరంగా కమ్మ, కాపుల మధ్య విబేధాలు లేవు, రంగా భార్య, అతని వ్యక్తిగత లాయర్, ముఖ్య అనుచరులు కూడా కమ్మవారే.

అటువంటి తరుణంలో కమ్మ, కాపుల మధ్య దేవినేని మురళి హత్యానంతరం ఏర్పడ్డ పరిణామాల్లో.. తెలుగుదేశం పార్టీకి, కమ్మ వారికి వ్యతిరేకంగా రంగాను, కొంత మంది కాపు కులపెద్దలను ఎగదోసిన రాజశేఖరరెడ్డి .. ఆ తరువాత "కాపునాడు" సభ విజయవంతం అవ్వటం, ఆ సభ ద్వారా కాపులు, తెలగ, బలిజలు ఏకమవ్వటం వంటి పరిణామాలు రెడ్డి వర్గం వారికి ఆందోళన కలిగించాయి. కాపు, బలిజ ఐక్యత, రంగా కాబోయే ముఖ్యమంత్రి అంటూ ఆ వర్గాలు చేస్తున్న ప్రచారం, వారికి వెన్నులో వణుకు కలిగించింది. అదే సమయంలో పిసిసి అధ్యక్షుడిగా



రంగా పేరు ప్రస్తావనకు రావటం, రంగాను ముందు పెట్టి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఎదుర్కుందామని, కాంగ్రెస్ లో అధిష్టానానికి దగ్గరగా ఉండే కాపు పెద్దలు హనుమంతరావు, శివశంకర్ లాంటి వారు ప్రతిపాదించడం.. వారికి కమ్మ వారైన చీ+ రంగా కూడా మద్దతివ్వటం వంటి పరిణామాలు, కాంగ్రెస్ పార్టీలో రెడ్డి వర్గం వారిని కలవరపాటుకు గురి చేశాయి.

రాయలసీమలో సంఖ్యా పరంగా అధికంగా ఉన్న బలిజలు, కోస్తాంధ్ర జిల్లాల్లో ఉన్న కాపులు ఏకమైతే.. తమకు భవిష్యత్తులో రాజకీయంగా, సామాజికంగా ముప్పు తప్పదని భావించి అతన్ని నిర్మూలించి కాపు ఉద్యమాన్ని అణచివేయాలని, రాజ శేఖరరెడ్డి ప్రణాళిక రచించాడు. తదనుగుణంగా పావులు కదిపి, రంగాను నిరాయుధుడిగా ఆమరణ దీక్షకు ఉసిగొల్పి, రంగాకు శత్రువు దేవినేని నెహ్రూను అడ్డం పెట్టుకొని.. రాయల సీమ గూండాలను పంపి బాంబులు వేయించి రంగాను హత్య చేయించాడు. అప్పటి నుండి ఇప్పటి వరకు బాంబుల సంస్కృతి లేని విజయవాడలో మొదటి, చివరి సారిగా రాజశేఖర రెడ్డి నేతృత్వంలో రంగాను దారుణంగా బాంబులు వేసి నరికి చంపి, ఆ హత్యను తెలుగుదేశం పార్టీ, కమ్మ వారికి పులిమి, రంగా హత్యానంతరం మారణకాండ సృష్టించి కమ్మ, కాపు కులాల మధ్య పూడ్చలేని అఖాతం సృష్టించడంలో రాజశేఖర రెడ్డి సఫలీకృతుడయ్యాడు.

అలా కోస్తాంధ్ర జిల్లాల్లో రెండు బలమైన కులాల మధ్య చిచ్చు రగిలించి రాజశేఖర రెడ్డి, ఆయన వర్గం చలికాచుకున్నారు. రంగా హత్యకు రాజశేఖరరెడ్డికి సహకరించిన దేవినేని నెహ్రూ, వసంత నాగేశ్వం రావు.. రాజశేఖరరెడ్డి పంచన చేరటం, తరువాత కాలంలో దేవినేని నెహ్రూ కొడుకు అవినాష్, వసంత నాగేశవరరావు కొడుకు వసంత కృష్ణప్రసాద్ జగన్ పంచన చేరటం లాంటి పరిణామాలు గ్రహిస్తే.. బలిజ/కాపుల పట్ల రాజశేఖర రెడ్డి, జగన్ నైజం ఏమిటో ఇట్టే అర్థమైపోతుంది. రెడ్డి రాజ్య వంశం పతనం బలిజ వారితోనే జరిగింది. మళ్ళీ వాళ్ళు బలపడితే భవిష్యత్తులో తమ ఆధిపత్యానికి సవాలుగా మారతారని భావించి, ఇప్పటి ముఖ్యమంత్రి జగన్ కూడా పవన్ కళ్యాణ్ను, కాపు, బలిజ ఐక్యతను దెబ్బతీయటానికి అదే వర్గంలో కొందరిని అధికారం, డబ్బులతో లోబరచుకుని వారిని అదే కాపులు, పవన్ కళ్యాణ్ పై అస్త్రంగా ప్రయోగించాడు. వంగవీటి రంగా కుమారుడు, రంగాతో సాన్నిహిత్యం ఉన్నవారు నిదానంగా వాస్తవాలు గ్రహించి పాత వైరాన్ని మరచి కమ్మవారితో ఐక్యత కోరుకోవటం జగన్ రెడ్డికి ఎంతమాత్రం రుచించటం లేదు.

జనసేన- తెదేపా పొత్తుతో భవిష్యత్తులో బలిజ వర్గం వారు రాజకీయంగా రాయలసీమ జిల్లాల్లో తమ ప్రాబల్యం తగ్గిపోతుందనే ఆందోళనలో ఉన్న జగన్ రెడ్డి వర్గం , మరిన్ని కుట్రలు, కుతంత్రాలు చేస్తుంది. వివేకవంతులైన కాపు, కమ్మ వర్గాలు, బీసీ, ఎస్సీ లను కలుపుకొని.. జగన్ రెడ్డి అరాచకవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించవలసిన సమయం ఆసన్నమైంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 12, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం






# ఒక నాయుడు...పది తలలు..!

### చంద్రబాబునాయుడు
### ఏడక్షరాల పేరు

పది తలలు అంటే ఆయన రావణుడా?
కాదు...
ఓ సమస్య ఎదురైతే దాని పరిష్కారం కోసం అవసరమైతే దశావతారం ఎత్తగలిగిన ధీశాలి.
చంద్రబాబు అంటే...
ప్రపంచానికి పరిచయం అవసరం లేని పేరు...
75 సంవత్సరాలు
45 సంవత్సరాల రాజకీయ అనుభవం
14 ఏళ్ల ముఖ్యమంత్రి
15 ఏళ్ల ప్రతిపక్ష నాయకుడు
ఉన్నత విద్యావేత్త
సమున్నత రాజకీయ వేత్త
విజనరీజి
అపర చాణుక్యుడు
అనితర సాధ్యుడు
రాజనీతిలో ఆరితేరినవాడు
పని రాక్షసుడు
హైటెక్ ముఖ్యమంత్రి
హైదరాబాద్ అభివృద్ధి ప్రధాత
అమరావతి రూపశిల్పి
ఇవీ...
ఆయన గురించి జనం చెప్పుకొనే కబుర్లు
అయితే ఇక్కడో సందేహం... చంద్రబాబు అంటే ఇంతేనా?
ఇంకా ఏమైనా వుందా?
ఆయన గురించి పూర్తిగా తెలిసిన వారు, ఆయన్ని దగ్గర నుండి గమనించిన వారు అనుకొనే మాటలు చాలా ఉంటాయ్...
చంద్రబాబు అసలు మానవ మాత్రుడా?
లేక...
ఆయనకు అతీంద్రియ శక్తులేమైనా ఉన్నాయా?
2024 మే నెలలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ఓ వైపు చంద్ర నిప్పులు చెరుగుతుంటే...
ఇంకో వైపు చంద్రబాబు గండ్ర గొడ్డలిలా కదన రంగంలో సాగుతున్నారు.
గుక్క తిప్పుకోకుండా ఆయన ఉపన్యసిస్తుంటే, చూపు మరల్చకుండా ఆయన్నే గమనిస్తూ లక్షలాది ప్రజలు.
రాష్ట్ర సమస్యలపై ఆయనకున్న అవగాహన, ప్రతీ అంశంపైనా సమగ్రమైన వివరణ ఇస్తూ సాగే బాబు ప్రసంగానికి ఫిదా అవ్వని వారుండరు.
శత్రులను ఎదుర్కోవడంలోనూ అదే సత్తా చూపడం ఆయనకే సాధ్యం!
ఇటీవల రాజమండ్రి సెంట్రల్ జైల్ లో పెట్టినప్పుడు బాబు పనైపోయిందని, ఇంకెంతో కాలం ఉండడని, ఆయనకు ఆరోగ్యం కూడా సహకరించదని శత్రువులు కథలు కథలుగా చెప్పుకున్నారు.
ఈ వయసులో బాబు మళ్ళీ తేరుకోవడం కష్టమేనని సాక్షాత్తూ స్వంత పార్టీ వారే చెప్పుకున్నారు.



జైలు నుండి విడుదలైన చంద్రన్నను చూసి జనం కొట్టిన జేజేలు చూసి నిఖిల ప్రపంచం నివ్వెరపోయింది.
అంటే భయంకరమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ (నిర్దోషిగా నిరూపణ కాకముందే) కేవలం బెయిల్ పై విడుదలైన ఆయనకు ఆ స్థాయిలో ఆదరణ లభించడం ఏంటి?
ఇదే చంద్రబాబుకున్న క్రెడిబులిటీ అంటే!
ఆయన జైలులో ఉండగానే హైదరాబాద్ లో ఐటీ ఉద్యోగులు ఆయనకు మద్దతుగా నిర్వహించిన మీటింగ్ సంచలనం సృష్టించింది.
వేలాది ఐటీ రంగ నిపుణులు, ప్రముఖులు ఆ సమావేశానికి తరలి వచ్చి సంఘీభావం ప్రకటించిన వైనం సాధారణ విషయం మాత్రం కాదు!
ఆ నేపథ్యంలో చంద్రబాబుకు వ్యతిరేకంగా, హైదరాబాద్ అంటే అదేదో తమ స్వంత జాగీరన్నట్టుగా ప్రవర్తించిన గులాబీ గుంపు అనతి కాలానికే అక్కడ దుకాణం మూసేయడం గమనించదగ్గ అంశం!
కట్ చేస్తే...
అదే ఉత్సాహం
అదే తెగువ
అదే పట్టుదల
ఎన్నికల ప్రచారంలో ఎక్కడ చూసినా ఆయనే...
ఉదయం అనంతపురంలో ఉంటే
మధ్యాహ్నం విజయవాడ
సాయంత్రం శ్రీకాకుళం...
మళ్ళీ రాత్రి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం. నేతలతో అర్ధరాత్రి వరకూ సమీక్షలు...
తెల్లవారగానే మళ్ళీ ప్రజల్లోకి...
ఎప్పుడూ చిన్న జ్వరం కానీ, జలుబు కారణంగా కానీ ప్రచారం వాయిదా పడిన దాఖలాలు లేకపోవడం మానవ మాత్రులకు సాధ్యమా?
ఇతర నేతలను గమనిస్తే...
గట్టిగా నాలుగు మాటలు మాట్లాడితే గొంతు నొప్పి...
ఓ ఫర్లాంగ్ దూరం నడిస్తే చాలు కాళ్ళు సాగిల పడి కళ్ళు బైర్లు కమ్ముతాయి.
ప్రచారం ప్రారంభించిన రెండు రోజులకే జ్వరం కారణంగా షెడ్యూల్లో మార్పులు...
ఎందుకిలా అంటే...
పాపం ఏసీ గదులకు అలవాటు పడిన జీవితం. ఒక్కసారే ఇలా తిరగాలంటే అలవాటు ఉండాలి కదా? అంటారు సదరు నేతల అభిమానులు.
ఇక్కడే ఓ వాస్తవం చెప్పుకోవాలి.
చంద్రబాబుకు ఏ లోటూ లేదు. చంద్రబాబు తలుచుకుంటే చంద్రమండలంలో కాపురం పెట్ట గలరు. ఆయనకు సమస్త సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.
అయినప్పటికీ ఆయన నిరంతరం జనంలో ఉండేందుకే ఇష్టపడతారు.
ఆయన జనంతో మమేకం అవుతారు.
అవును
జనమే ఆయన బలం... జనమే ఆయన బల హీనత కూడా..!
బాబు అవసరమా?
ఆయనకు రాజకీయాలు అవసరమా?
ఆల్రెడీ బాబుకు వయసైపోయింది కదా? అని కొందరు...
ఆయనకు 75 సంవత్సరాలొచ్చాయి. ఇక ఇదే చివరి ఛాన్స్ కావొచ్చేమో అని మరికొందరు అంటు న్నారు.
పొరుగు రాష్ట్రం తమిళనాడుకు కరుణానిధి తన 95 సంవత్సరాల వయస్సులోనూ ముఖ్యమంత్రి గా పాలించారు కదా? అంటున్నారు బాబు భక్తులు!
అవును ఆంధ్రప్రదేశ్ లాంటి అస్తవ్యస్థ రాష్ట్రానికి బాబు అవసరం వుంది.
నాయకుడా మళ్ళీ నువ్వే రావాలి... స్వర్ణాంధ్ర సాధకుడవై ముందుకు నడవాలి... అంటున్నారు ఆయన అభిమానులు.
బాబు మళ్ళీ రావాలి.
వస్తారని ఆశిద్దాం!

- శ్రీనివాస్ కృష్ణ దుద్దుపూడి
సీనియర్ జర్నలిస్ట్, రాజమహేంద్రవరం



# బటన్ నొక్కితే సరిపోదు.. అనుభవం కూడా అవసరం!

ఒకడు విమానాశ్రయంలో విమానాలు తుడిచే పనిలో ఉన్నాడు. అలా తుడుస్తున్నప్పుడు కాక్పిట్ లో, 'విమానం నడపడం ఎలా?' అన్న పుస్తకం కనపడింది.
అతనిలో ఆసక్తి కలిగి పుస్తకం తెరిచాడు.
మొదటి పేజీలో 'విమానం ఇంజన్ స్టార్ట్ అవ్వాలంటే ఆకుపచ్చ బటన్ నొక్కాలి' అని ఉంది. అతడు అది నొక్కాడు. విమానం ఇంజన్ స్టార్ట్ అయింది.
అతడికి ఆసక్తి పెరిగింది. రెండో పేజీ తిప్పాడు.
'విమానం కదలాలంటే 'పచ్చ బటన్ నొక్కండి' అని ఉంది. అతడు నొక్కి చూసాడు. విమానం కదిలింది.
అతడు మరింత ఆసక్తిగా మూడో పేజీ తెరిచాడు.
'విమానం వేగం అందుకోవాలంటే నీలం బటన్ నొక్కండి' అని ఉంది. అతడు నీలం బటన్ నొక్కాడు. విమానం వేగం అందుకుంది.
అతడు మరింత ఉత్సాహంగా నాలుగో పేజీ తిప్పాడు.
'విమానం గాలిలోకి ఎగరాలంటే ఆరెంజ్ బటన్ నొక్కండి' అని ఉంది. అతడు ఆరంజ్ బటన్ నొక్కాడు. విమానం గాల్లోకి లేచింది.
యమా వేగంగా గాల్లో తేలుకుంటూ పోతున్న విమానంలో ఉన్న అతను ఐదో పేజీ తిప్పాడు.
'విమానం కిందకు దిగాలంటే 'ఈ పుస్తకం 2వ వాల్యూమ్ ' కొనండి' అని ఉంది. ఇందులో నీతి ఏంటంటే... విమానం అయినా... అధికారం అయినా... ఒక్క అవకాశం వచ్చింది కదా అని అనుభవం లేకుండా ఎక్కితే... సర్వ నాశనం కాక తప్పదు.
నడపడం అంటే బటన్ నొక్కడమే కాదు... సమర్థత అనుభవం కూడా ఉండాలి.

- రావి రామ్మోహన్‌రావు

# అవును.. అవి కనిపెట్టింది మన మేధావి జగనన్నే!

### థాంక్యూ కాదు.. గుడ్ బై చెప్పాల్సిన సమయం
### జగన్ సార్ చేతిలో 'ఇస్రో' లేదు
### ఉంటే 'వైసీపి ఉపగ్రహాలు' తయారు

ఆంధ్రప్రదేశ్‌కి జగన్ అనే ఓ మహా మేధావి లభించడంతో కేవలం 5 ఏళ్ళలో రాష్ట్రం దశ, దిశ తిరిగిపోయాయి. మన మేధావి గొప్పదనం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.

ఏడాది ముగింపు సమయంలో ఆ ఏడాదిలో జరిగిన ముఖ్య సంఘటనల గురించి చెప్పుకున్నట్లే సరిగ్గా మరో నెల రోజులలలో పదవిలో నుంచి దిగిపోబోతున్న మన మేధావి గురించి కూడా నాలుగు ముక్కలు చెప్పుకోవడం సబబే.యావత్ భారతదేశానికి ఢిల్లీ ఒక్కటే రాజధాని. కానీ దానిలో భాగమైన, రాష్ట్ర విభజన తర్వాత భౌగోళికంగా, జనాభా, ఆర్థిక వనరులు, ఆదాయం పరంగా సగానికి తగ్గిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్క రాజధాని సరిపోదు మూడు రాజధానులు చాలా అవసరమని కనిపెట్టింది మన జగన్మోహన్ రెడ్డే. కానీ 5 ఏళ్ళ పాలన తర్వాత రాష్ట్రానికి ఒక్క రాజధాని కూడా లేకుండా చేసిన క్రెడిట్ కూడా పూర్తిగా ఆయనదే.

భారత్‌కు స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశాబ్ధాలయ్యింది. ఈ సుదీర్ఘ కాలంలో దేశాన్ని పాలించినవారందరూ దేశాభివృద్ధి ద్వారానే దేశంలో పేదరికం, నిరుద్యోగ సమస్య వంటివి సమసిపోతాయని గట్టిగా నమ్మి ఆ దిశలో కృషి చేశారు. అందువల్లే నేడు భారత్ అగ్రదేశాల సరసన నిలబడగలిగే స్థాయికి ఎదిగింది.కానీ వారెవరూ కలలో కూడా ఊహించలేని కొత్త విషయాన్ని మన జగన్ సార్ కనిపెట్టి చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటు చేయించడం, వాటితో ఉద్యోగాలు కల్పించడం కోసం నానా తిప్పలు పడటం కంటే, సంక్షేమ పథకాల ద్వారా జనాలకు డబ్బు పంచిపెడితే పేదరికం సమసిపోతుందని, దాంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గణనీయంగా అభివృద్ధి చెందుతుందని కనిపెట్టారు.

ఈ విధానాన్ని చాలా నిబద్ధతతో అమలు చేస్తున్నారు కూడా. కానీ గిట్టనివారు ఆయన ఆలోచనలను అర్ధం చేసుకోలేకపోతు న్నారు అంతే! రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బాగోలేదని కనిపెట్టింది.. దానిని ప్రక్షాళన పేరుతో అల్లకల్లోలం చేసిన క్రెడిట్ కూడా మన సారుదే!

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్, ఉద్యోగుల భవిష్యత్ రెంటినీ దృష్టిలో పెట్టుకొని ఉద్యోగులకు 'జిపిఎస్' ఫిట్ చేయాలనే గొప్ప ఆలోచన వచ్చింది మన సారుకే.

రాష్ట్రంలో మునిసిపల్, రెవెన్యూ, పంచాయితీరాజ్ మూడు శాఖలు, వాటిలో లక్షలాది మంది ఉద్యోగులు, అధికారులు పని చేస్తుండగా, వాటికి సమాంతరంగా సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థలను సృష్టించిన మహా మేధావి మన సారే!

ఇప్పుడు 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్' కనిపెట్టింది మన సిఎం సారే. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి.

అదృష్టవశాత్తు జగన్ సార్ చేతిలో 'ఇస్రో' లేదు. ఉండి ఉంటే దానిని కూడా ప్రక్షాళన చేసి 'వైసీపి ఉపగ్రహాలు' తయారు చేయించేవారేమో?

ఇదివరకు మేధావులైన పలువురు శాస్త్రవేత్తల గొప్పదనాన్ని ఈ ప్రపంచం గుర్తించలేక వారిని నానా మాటలు అంది. ఆ తర్వాత వారు మహా మేధావులని లోకం గుర్తించి కీర్తించడం




మొదలుపెట్టింది. బహుశః జగన్ మేధావి అనే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ గుర్తించలేకపోతున్నారు.కానీ రాబోయే రోజుల్లో అందరూ తప్పకుండా గుర్తిస్తారు.. ఎందుకంటే ఈ 5 ఏళ్ళలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన నష్టం, ఈ రుణభారం ఇప్పట్లో తీరేవి కావు వాటిని ప్రజలే భరించాలి కనుక!

ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చి ఇదే తాను ప్రజలకు చేసిన మేలు అని గొప్పగా చెప్పుకుంటూ, అందుకు ప్రజల చేత 'థాంక్యూ సిఎం సార్' అని చెప్పించుకుంటున్నారు కూడా.

మా నమ్మకం మా భవిష్యత్ అన్నీ నువ్వే అని అనుకునేలా రాష్ట్ర ప్రజలందరినీ గంపగుత్తగా హిప్నటైజ్ చేయాలనే గొప్ప ఆలోచన కూడా జగన్ సార్‌దే. ఇందుకు మరోసారి 'థాంక్యూ సిఎం సార్' అని చెప్పుకోవలసిందే. రాష్ట్రాన్ని పాలించి, అభివృద్ధి చేయమని ప్రజలు జగన్‌కు అధికారం కట్టబెడితే, అది చేయకపోగా ఇలా ప్రతీ వ్యవస్థలో వేలు పెడుతూ సజావుగా నడుస్తున్నవాటిని అల్లకల్లోలం చేస్తున్నారు.

ఈ విపరీత ఆలోచనలు, అనాలోచిత విధానాలు ఇలాగే కొనసాగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హటాత్తుగా కుప్పకూలిపోయే రోజు ఎంతో దూరంలో లేదు. కనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రజలందరూ కలిసి రక్షించుకోకపోతే ఆ తర్వాత చింతించి ప్రయోజనం ఉండదు.

కనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ ఆలోచించుకుని, సరైన నిర్ణయం తీసుకునేందుకే మూడు రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది. థాంక్యూ కాదు.. గుడ్ బై చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అందరూ గ్రహిస్తే మంచిది.

-మంజరి, పొన్నూరు

# షుక్రియా మోదీ సాబ్..

## ముస్లిం మహిళల సలామ్ - ముస్లింల ఓట్లే కీలకం!

- 38 నియోజకవర్గాల్లో ముస్లిం ఓట్లే ప్రధానం
- అక్కడ 40 వేల నుంచి 80వేల ఓటర్లు
- రాయలసీమలోనే అధికం
- కోస్తాలో తక్కువే
- మరికొన్ని చోట్ల 30 వేలు
- ముస్లిం మహిళా ఓటర్లే ఎక్కువ
- వారిపై త్రిబుల్ తలాక్ ప్రభావం ఎక్కువే
- త్రిబుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళల్లో మోదీకి సానుకూలత
- తలాక్ రద్దుతో తమ జీవితాలకు మోదీ భద్రత కల్పించారన్న భావన
- తెలంగాణకు భిన్నంగా ఆంధ్రా ముస్లిములు
- విజయాన్ని శాసిస్తున్న ముస్లిం మైనారిటీ ఓటర్లు

( మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీలోని కొన్ని కీలక నియోజకవర్గాల్లో ముస్లిం మైనారిటీలు విజయాన్ని శాసిస్తున్నారు. ప్రధానంగా రాయలసీమలోని పలు నియోజక వర్గాల్లో, ముస్లిం ఓటర్ల సంఖ్య గణనీయంగా కనిపిస్తోంది. రేపటి ఎన్నికల్లో వారే విజయాన్ని నిర్దేశించ నున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

రాయలసీమలోని కర్నూలు, కడప, నంద్యాల, ఆదోని, హిందూపురం, పీలేరు, మదనపల్లి వంటి నియోజకవర్గాల్లో ముస్లిం ఓటర్ల సంఖ్య 50 వేల నుంచి 80 వేల వరకూ ఉండటం గమనార్హం. ఇక కోస్తాలో విజయవాడ వెస్ట్, గుంటూరు ఈస్ట్, ఒంగోలు, చిలకలూరిపేట, గుంటూరు వెస్ట్, నర్సరావుపేట, గురజాల వంటి నియోజవర్గాల్లో 25 నుంచి 37 వేల ఓట్ల వరకూ ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కాగా, వీరిలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉండటం ఆసక్తికరం. దానితో రేపటి ఎన్నికల్లో త్రిబుల్ తలాక్ నిర్ణయం సానుకూలంగా మారే అవకాశాలు లేకపోలేదు. నిజానికి మతవాదం-మతభావన విషయంలో తెలంగాణతో పోలిస్తే, ఆంధ్రాలో చాలా తక్కువ. ఏపీలో హిందు-ముస్లిములు కలసి జీవిస్తుంటారు. దాదాపు అన్ని పట్టణాలు, చివరకు మండల కేంద్రాల్లో కూడా హిందువులకు సంబంధించిన షాపులను, ముస్లిములు అద్దెకు తీసుకుని వ్యాపారాలు చేస్తుంటారు.

గ్రామాలు-మండల కేంద్రాల్లో అయితే, హిందువుల అరుగులమీదనే ముస్లిములు చేతివృత్తులు చేసుకుని జీవిస్తుంటారు. ఇక శ్రీశైలం, తిరుపతికి వెళ్లే ముస్లింల సంఖ్య చాలా ఎక్కువగా కనిపిస్తుంది. పైగా ఆంధ్రా ముస్లిం మహిళల్లో చదువుకున్న వారి సంఖ్య ఎక్కువ. ఈ సంఖ్య తెలంగాణలో తక్కువగానే ఉంటుంది. కర్నూలు వంటి అతి తక్కువ నగరాల్లోనే మత భావన-అప్పుడప్పుడూ ఉద్రిక్త పరిస్థితి కొద్దిగా కనిపిస్తుంటుంది. ఈ నేపథ్యంలో త్రిబుల్ తలాక్ ప్రభావం, ఆంధ్రా మహిళలపై ఎక్కువగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. త్రిబుల్ తలాక్ రద్దుతో మోదీ ప్రభుత్వం ముస్లిం మహిళల జీవితాల్లో వెలుగునింపింది. ఇది తమ జీవితాలకు భరోసా-భద్రత ఇచ్చిందన్న భావన ముస్లిం మహిళల్లో బలంగా నాటుకుపోయింది.



ముస్లిం పురుషులు ఎంతమంది నయినా పెళ్లిచేసుకునే ఈ విధానానికి.. మోదీ ప్రభుత్వం తెరదించిన రోజు, దేశవ్యాప్తంగా ముస్లిం మహిళలు రోడ్డెక్కి సంబరాలు చేసుకున్న విషయం తెలి సిందే. దానితో రేపటి ఎన్నికల్లో ముస్లిం పురుషుల ఓట్లు రాకపోయినప్పటికీ, మహిళల ఓట్లు ఖాయంగా పడతాయన్న భరోసా బీజేపీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. రేపటి బీజేపీ ఎన్నికల ప్రచారంలో త్రిబుల్ తలాక్ ఒక అస్త్రం కానుంది.

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల్లో ముస్లింల ఓట్లు అధికంగా ఉన్న నియోజక వర్గాలు.

విజయవాడ వెస్ట్ - 60000
గుంటూరు ఈస్ట్ - 70000
నెల్లూరు సిటీ - 60000
కర్నూలు - 90000
కడప - 80000
అనంతపురం అర్బన్ - 55000
నంద్యాల - 60000
ఆదోని - 70000
మదనపల్లి - 50000
ప్రొద్దుటూరు - 50000
చిత్తూరు - 25000
తెనాలి - 25000
మచిలీపట్నం - 20000
ఒంగోలు - 30000
హిందూపురం - 50000
గుంతకల్లు - 40000
కదిరి - 40000
రాయచోటి - 65000
తాడిపత్రి - 30000
చిలకలూరిపేట - 35000
నరసరావుపేట - 30000
నెల్లూరు రూరల్ - 30000
కావలి - 20000
ఉదయగిరి - 32000
ఆత్మకూరు - 31000
కోవూరు - 22000
బద్వేలు - 24000
పులివెందుల - 31000
కమలాపురం - 30000
జమ్మలమడుగు - 25000
మైదుకూరు - 27000
నందిగామ - 22000
జగ్గయ్యపేట - 21000
తాడికొండ - 23000
మంగళగిరి - 25000
పొన్నూరు - 26000
ప్రత్తిపాడు - 21000
గుంటూరు వెస్ట్ - 30000
పెనమలూరు - 25000
పెదకూరపాడు - 22000
సత్తెనపల్లి - 31000
వినుకొండ - 20000
గురజాల - 37000
మాచర్ల - 20000
బాపట్ల -20000
పర్చూరు -20000
మార్కాపురం - 20000
గిద్దలూరు - 27000
ఆళ్లగడ్డ - 40000
శ్రీశైలం - 42000
నందికొట్కూరు - 38000
పాణ్యం - 35000
బనగానపల్లె - 30000
డోన్ - 20000
ఎమ్మిగనూరు -27000
ధర్మవరం - 20000
రాజంపేట - 25000
తంబళ్లపల్లె - 25000
పీలేరు - 45000
మదనపల్లి - 45000
పుంగనూరు - 35000
చిత్తూరు - 22000
పలమనేరు - 3800

జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 12, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## 2024 ఎన్నికల స్పెషల్

# పదండి ముందుకు..

కుక్కపిల్ల
అగ్గిపుల్ల
సబ్బు బిళ్ళ
కావేవీ కవిత కనర్హం
అది శ్రీశ్రీ గారి తరం .!

కోడి కత్తి గాటు..
గంద్ర గొడ్డలి వేటు..
కన్న తల్లి చేటు..
సొంత చెల్లి గిరాటు..
గులక రాయి గీటు..
కావేవీ జగన్ కనర్హం ..!

మాట తప్పం, మడమ తిప్పం! జగన్ నినాదం ..!

పోలవరం పర్సెంటా అర పర్సెంటా అపోహలొద్దన్న అ నిల్ నోటిపారుదలే కానీ, అణుమాత్రం కదలని నీటిపారుదల

ప్రతిపక్షంలో ఉన్నపుడు ఇసుకదందాలను అరికడతా .!
అధికార పక్షంలో దందాలతోనే మొదలిడిన నీ పాలన !!

మెజారిటీ లోక్సభ సీట్లు ఇస్తే ప్రత్యేక హోదా చిటికెతో తెస్తానని సవాల్!!
ఈ ఐదేళ్లుగా ఢిల్లీలో నీ సాష్టాంగ ప్రమాణాలన్నీ ఢమాల్!!

నాడు అమరావతే రాజధానని ప్రకటించావ్ .!
నేడు అవిఛ్చిన్నం చేసి రైతుల పట్లవికృత హాసం చేస్తున్నావ్? ?

నాడు షిన్నన్న హత్యకి సీబీఐ కావాలని మారాం చేసావ్ !

కమ్మరావతని నమ్మించావ్.. !
రైతుల దీక్ష...వారి ఉసురు తగలకపోవునా నీ అధికార మదానికి అగ్నిపరీక్ష.?

మూడు రాజధానులని న్నావ్ ..! ఇప్పుడు త్రీ క్యాపిటల్స్ బ్రాండ్ బార్లలో కళకళ లాడిస్తున్నావ్!

నాకే పత్రికలు లేవు మీడియా లేవంటివి.!
మరి సాక్షి పత్రిక మీడియా ఎవడబ్బసొమ్మని నారసురవధ అంటవి?

నీ దృష్టిలో
విశ్వసనీయతా అంటే
ఇదేనా జగన్??

షిన్నాయన్ని చంపి
సాక్షిలో గుండెపోటని
తర్వాత ఎవరో సంపితిరని
ఆపైన షిన్నాయన రెండో భార్య పై నింద మోపి,ఇంకా దిక్కుతోచక సొంతోళ్ళే అంతం చేశారని మాట మార్చిన ఊసరవెల్లివి!!

నీ గతం
ఒక చీకటి మయం..
నీ పాలన అంతా
కామాంధులు
మదాంధుల పరం.
అస్తవ్యస్తం..
అధికార దుర్వినియోగం..
అభివృద్ధి తిరోగమనం..!

ప్రశ్నించే గొంతుకని పెరికివేయటం..
హక్కులని కాలరాసే సంకెళ్లు ..
దళిత మరణాల డోర్ డెలివరీలూ...

పదండి ముందుకు
ప్రతి గళం యువగళమై ..
ఎండని, వానని, వాగని పొద్దని లెక్కించక
పిడికిలి తెరచి
చూపుడువేలుని
ఎక్కుపెట్టి ...
గురిపెట్టి మరీ సంధించండి!













అభివృద్ధి అడవి
పాలన అప్పుల కదలి
జగ మెరిగిన సత్యం .!

మద్యపాన నిషేధం మామ హామీ!
భూం భూం ధాంధాం తో జనమంతా హరీ .!!

ఇంటికో ఉద్యోగం యువతకు చేయూత జగన్ మాట .!
వీధికో గంజాయి వనం అన్నేసిన బాట .!

నేడు షెల్లి సీబీఐ విచారణంటే అంతలా ఘోషిస్తున్నావ్??

మాటతప్పం మడమతిప్పం
సింహం సింగల్
అన్నావ్ కదా !
మరి మద్యనిషేధం, పోలవరం, నియామకాలు
పాతాళంలో తొక్కి పరదామాటున పయనం ఏందన్న?

అమరావతి అంతా గ్రాఫిక్స్ ,

మరి వీటిలో నీ విశ్వసనీయత .....
మానవతా విలువలెక్కడ ఉన్నాయో వెతికి చెప్పన్నా..?

ఇలా చెప్పూపోతే తరగని నీ హీనచరిత్ర అక్షరరూపం కనుక దాలిస్తే ఏ గ్రంథాలయాలు కూడ సరిపోవు!!

గతించేకాలం ఎంతో దూరంలో లేదు, చెప్పుకోటానికి ఏముంది మీకు గర్వ కారణం.?

బాధిత పీడిత బంధువులారా పదండి ముందుకు..
పదండి తోసుకు...
నిశీధి పాలనపైకి

అంతం చేద్దాం...ఆహుతి
చేద్దాం..ఉన్మాదుల దాష్టికాలకు చరమ గీతం పాడుదాం

- డాక్టర్ శృతి

## భూమి-స్థిరాస్తి హక్కుపై
# జగన్ శరాఘాతం

భూమి అత్యంత కీలకమైన ఉత్పత్తి సాధనం. సరళీకృత ఆర్థిక విధానాలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో భూమి విలువ అనూహ్యంగా పెరిగిపోయింది. కార్పొరేట్ సంస్థలు, బడా కంపెనీల డేగ కళ్ళు భూములపై పడ్డాయి. భూ కబ్జాదారులు – మాఫియా ముఠాల నుండి గ్రామీణ – పట్టణ ప్రాంతాల్లో నిజమైన హక్కుదారులు తమ భూమిని – స్థిరాస్తులను, సమాజం యొక్క ఉమ్మడి ఆస్తి అయిన భూములు – సహజ వనరులను పరిరక్షించుకోడం పెద్ద సమస్యగా తయారయ్యింది. ఈ నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ భూ హక్కు చట్టం–2023ను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ చట్టాన్ని పౌరులందరూ సమగ్రంగా అధ్యయనం చేయాలి.

మన రాజ్యాంగానికే దాదాపు 130 సవరణలు చేశారు. వలస పాలన నాటి చట్టాలను ప్రక్షాళన చేయకూడదని ఎవరూ అనరు. రాజ్యాంగం యొక్క మౌలిక సూత్రాలైన పౌర హక్కులు, మానవ హక్కులు,



ప్రజాస్వామ్య హక్కులు, సమానత్వం, సమాజం యొక్క విస్తృత ప్రయోజనాలను ప్రామాణికంగా తీసుకొని హేతుబద్ధంగా చట్టాలను రూపొందించాలి.

కానీ, ఇప్పుడు జరుగుతున్నదేమిటి! పౌరులు అనుభవిస్తున్న హక్కులను కాలరాస్తూ చట్టాల రూపకల్పన జరుగుతున్నది. చట్ట సభల్లో సమగ్ర చర్చ లేకుండా, ప్రతిపక్ష సభ్యులను మూకుమ్మడిగా సభ నుండి సస్పెండ్ చేసి బిల్లులను ఆమోదించే అప్రజాస్వామికమైన ప్రక్రియ నేడు సర్వసాధారణంగా మారింది.

భూ సేకరణ – పునరావాస చట్టం –2013, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం వంటి ప్రగతిశీల చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రపూరిత విధానాలను అమలు చేస్తూనే ఉన్నది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమరావతి రాజధాని అంశం మొదలుకొని అనేక ప్రజా వ్యతిరేక చట్టాలును చేసింది. వాటిలో పలు చట్టాలు న్యాయ సమీక్షలో రద్దు లేదా ఉపసంహరణతో కాలగర్భంలో కలిసిపోయాయి.

తాజాగా, ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని తీసుకు రావడానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొట్టమొదట 2019 జూలై 29న శాసనసభ, శాసనమండలిలో బిల్లు ప్రవేశపెట్టి, అదే రోజు ఆమోదింపచేయించుకున్నది. అటుపై దాన్ని ఉపసంహరించుకొని, మళ్ళీ 2020 డిసెంబరు 2న బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి, అటుపై మళ్ళీ ఉపసంహరించుకొన్నది.

ఈ ఉపసంహరణలకు కారణం బహుశా కేంద్ర ప్రభుత్వం ఏమైనా సవరణలు సూచించిందేమో! 2022 సెప్టెంబరు 21న మళ్ళీ బిల్లు ప్రవేశపెట్టి, అదే రోజు ఆమోదంపొందారు. దాన్ని గవర్నర్ అక్టోబరు 22న రాష్ట్రపతి ఆమోదానికి పంపితే 2023 సెప్టెంబరు 29న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం –2023ను అధికారికంగా అక్టోబరు 17న ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించారు. అక్టోబరు 31 నుండి అమలులోకి తీసుకోస్తూ ప్రభుత్వం జీ.ఓ.నెం.512ను నవంబరు 1న జారీ చేసింది. చట్టంలోని సెక్షన్ 3కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ భూమి సాధికార సంస్థ (లాండ్ అథారిటీ)ను ఏర్పాటు చేస్తూ డిసెంబరు 29న జీ.ఓ.నెం.630ని జారీ చేసింది.

చట్టంలో పేర్కొన్న మేరకు చీఫ్ సెక్రటరీ/స్పెషల్ చీఫ్ సెక్రటరీ/ ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి ఐఏఎస్ అధికారిని చైర్ పర్సన్ గాను, ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి ఐఏఎస్ అధికారిని కమిషనర్ గాను నియమిస్తుంది. రోజు వారి నిర్వహణ బాధ్యతలు కమిషనరుపైనే ఉంటుంది. వారితో పాటు మరో ముగ్గురు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. సెక్షన్ 28(సి) ప్రకారం చైర్ పర్సన్ ను తొలగించే అధికారాన్ని ప్రభుత్వం తన గుప్పెట్లో పెట్టుకొన్నది. అంటే, స్వయం ప్రతిపత్తిలేని సంస్థ ఆంధ్రప్రదేశ్ భూమి సాధికార సంస్థ.

"టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(టిఆర్ఓ)"ను ఆంధ్రప్రదేశ్ భూమి సాధికార సంస్థ ఎవరినైనా వారి పేరు లేదా అధికారి హోదా ప్రస్తావనతో ఒక నోటిఫికేషన్ ద్వారా నియమిస్తుందట. పౌరుల భూమి – స్థిరాస్తి హక్కుకు సంబంధించిన వ్యవహారాలన్నింటిపై ఆ టిఆర్ఓ సర్వాధికారి.

టిఆర్ఓ తన పరిధిలోకి వచ్చే స్థిరాస్తుల సమాచారాన్ని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే శాఖల నుండి మరియు పాస్ పుస్తకాల ఆధారంగా సేకరించుకొని, క్రోడీకరించి, ముసాయిదా జాబితాను తయారు చేసి, బహిరంగ నోటిఫికేషన్ జారీ చేస్తారట. అందులో పొరపాట్లు, లోపాలుంటే హక్కుదారులు రెండు సం.ల లోపు అభ్యంతరాలు తెలియజేసుకోవచ్చుట. ఒకవేళ చేసుకోకపోతే అపైన అవకాశం ఉండదట. తద్వారా వారికున్న హక్కును కోల్పోతారట.


వివాదరహితమైన స్థిరాస్తులను ఒక రిజిస్టరులోను, వివాదాలున్న స్థిరాస్తులను మరొక రిజిస్టరులోను, ఆరోపణలు మరియు ఒప్పందాలున్న ఆస్తుల వివరాలను ఇంకొక రిజిస్టరులోను టిఆర్ఓ



నమోదు చేస్తారట. టిఆర్ఓ స్థాయిలో పరిష్కారంకాని వివాదాలను "లాండ్ టైట్లింగ్ అప్పెలెట్ ఆఫీసర్(ఎల్.టి.ఏ.ఓ.)" కు అప్పగిస్తారట. వివాదాల నమోదు రిజిస్టరులో చేర్చినట్లైతే సదరు భూమి – స్థిరాస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలకు చట్టం అనుమతించదు.

"లాండ్ టైట్లింగ్ అప్పెలెట్ ఆఫీసర్ (ఎల్.టి.ఏ.ఓ.)"గా జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి (ఉద్యోగంలో ఉన్న లేదా విశ్రాంతి అధికారి)ని రాష్ట్ర అథారిటీ నియమిస్తుందట. చట్టంలోని సెక్షన్ 37 ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ అప్పీలేట్ అధికారి "సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908" ద్వారా నిర్దేశించబడిన విధానానికి కట్టుబడి ఉండకుండా, సహజ న్యాయాన్ని కొలబద్ధగా పెట్టుకొని తీర్పులు చెప్పాలని మార్గనిర్దేశం చేయబడింది. ఇది అత్యంత ప్రమాదకరమైన నిబంధన.

ఎల్.టి.ఏ.ఓ. ఇచ్చే తీర్పులపై హైకోర్టులో మాత్రమే సమీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చుట. సెంటు



మొదలుకొని రెండెకరాల లోపు భూమి, పట్టణ ప్రాంతాల్లో చిన్న చిన్న నివాస గృహాలున్న పేద, మధ్యతరగతి ప్రజలే ఎనభై తొంభై శాతం వుంటారు. న్యాయం కూడా ఖరీదైన అంగడి సరుకుగా మారిన నేటి సమాజంలో న్యాయం కోసం ఎంత మంది హైకోర్టును ఆశ్రయించగలరు. అది కూడా టిఆర్ఓ నుండి సర్టిఫికేట్ తీసుకొన్న మీదటే దరఖాస్తు చేసుకోవాలట. హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చినా టిఆర్ఓ దగ్గర 15 రోజుల్లో లేదా ఆపైన వారం రోజుల్లో అపరాధ రుసుం చెల్లించి నమోదు చేసుకొంటేనే అమల్లోకి వస్తుందట!

ఈ చట్టంలోని సెక్షన్ 38 ప్రకారం భూమి మరియు స్థిరాస్తుల వివాదాలను సివిల్ కోర్టుల అధికార పరిధి నుండి తొలగిస్తున్నట్లు విస్పష్టంగా పేర్కొనబడింది. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు ల్యాండ్ టైట్లింగ్ అప్పెలెట్ అధికారి మాత్రమే ఈ చట్టం పరిధిలో తీర్పులు ఇచ్చే అధికారాన్ని కట్టబెట్టారు.

ఆంధ్రప్రదేశ్ భూమి సాధికార సంస్థ తన కార్యకలాపాల నిర్వహణ కోసం చట్టంలోని సెక్షన్ 30(2) ప్రకారం ప్రభుత్వం అందజేసే ఆర్థిక తోడ్పాటుతో పాటు ఏదైనా సంస్థ నుండి ఆర్థిక సహాయాన్ని గ్రాంట్ల రూపంలో, విరాళాలు, బహుమతులను స్వీకరించవచ్చని విస్పష్టంగా పేర్కొనబడింది. దీని అర్థమేంటో! పర్యవసానాలు ఎలా ఉంటాయో!

ఇది నిజమైన హక్కుదారుల ఆస్తి హక్కును కాలరాయదా! కార్పొరేట్ మరియు బడా సంస్థలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు భూముల ఆక్రమణదారులు, భూ మాఫియా ముఠాలు మాత్రమే విరాళాలు, బహుమతుల రూపంలో లంచాలిచ్చి, అవినీతి – అక్రమాలకు పాల్పడి, తమకు అనుకూలమైన తీర్పులను పొందడానికి ఈ నిబంధనను దుర్వినియోగం చేయడానికి అవకాశం కల్పించదా!

అక్రమాలను చట్టబద్ధం చేసుకోవడానికి మాత్రమే ఈ నిబంధనను చట్టంలో పొందుపరిచారా! పౌరుల భూమి – స్థిరాస్తి హక్కులను పరిరక్షించాల్సిన ఆంధ్రప్రదేశ్ భూమి సాధికార సంస్థ స్వయం ప్రతిపత్తితో, రాజ్యాంగం – చట్టాలకు లోబడి, నిష్పాక్షికంగా విధులు నిర్వహించడానికి ప్రభుత్వమే వార్షిక బడ్జెట్ నుండి నిధులను కేటాయించాలి కదా!

రాష్ట్రంలో పట్టా భూములతో పాటు దేవాదాయ భూములు, భూదాన భూములు, ఇనాం భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ పరంబోకు భూములు, చెరువులు – కుంటలు – వాగులు – వంకలు – చిట్టడవులు, తదితర భూములు లక్షలాది ఎకరాలు ఉన్నాయి. విస్తారమైన భూముల్లో నిక్షిప్తమైన అమూల్యమైన ఖనిజ సంపద ఉన్నది. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకాన్ని అత్యంత లోపభూయిష్టంగా అమలు చేశారు. భూ హక్కు పత్రాల్లో(పాస్ బుక్స్) తప్పులు మరియు భూ రక్ష సర్వే రాళ్లు నాటడం, వాటిపై ముఖ్యమంత్రి ఫోటో, పేరు ముద్రించడం తీవ్ర అభ్యంతరకరం, అత్యంత గర్హనీయం.

ఈ పూర్వరంగంలో ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం–2023, భూమి మరియు స్థిరాస్తి ఉన్న వారి హక్కుకు ప్రమాదపు ఘంటికలు మ్రోగించడమే కాదు, ప్రజలందరి ఉమ్మడి ఆస్తిగా ఉన్న భూములు, సహజ వనరులు మాఫియాల పరం కాకుండా పరిరక్షించుకోవాలంటే ఈ చట్టాన్ని రద్దు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సంస్థలు, ప్రజలు ఈ సమస్యపై దృష్టి సారించాలి.

జనవరి 5న చైతన్య వేదిక ఆధ్వర్యంలో న్యాయవాది పి.ఎస్. చందు అధ్యక్షతన ఏలూరులో జరిగిన సభలో ప్రధాన వక్తగా పాల్గొని, పైన పేర్కొన్న అంశాలను నా ప్రసంగంలో స్థూలంగా ప్రస్తావించాను. సభకు న్యాయవాదులతో పాటు బ్యాంకింగ్, తదితర రంగాలకు చెందిన మధ్యతరగతి బుద్ధిజీవులు, ప్రజా సంఘాల నేతలు హాజరయ్యారు. న్యాయవాది రతన్ రాజు చట్టంలోని లొసుగులను వివరించారు. న్యాయవాది పి.పి. శాస్త్రి వక్తలను సభకు పరిచయం చేశారు.



- టి. లక్ష్మీనారాయణ
సామాజిక ఉద్యమకారుడు,
ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




2024 ఎన్నికల స్పెషల్






# జగన్‌కు రెడ్ల ఝలక్!

- వైసీపీకి రెడ్లు దూరం
- పల్నాడు నుంచి నెల్లూరు వరకూ వ్యతిరేక పవనాలు
- రాయలసీమలో వైసీపీ-టీడీపీ వైపు చీలిన రెడ్లు
- వాలంటీర్లను తెచ్చి తమ పలుకుబడిని దెబ్బ తీశారన్న ఆగ్రహం
- ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో కూడా తమకు విలువ ఉండేదని స్పష్టీకరణ
- టీడీపీ హయాంలోనే గౌరవం ఉండేదని వాపోతున్న రెడ్డి సర్పంచులు
- వాలంటీర్ల వ్యవస్థతో గ్రామాల్లో తమ పెత్తనం దెబ్బతీశారని కన్నెర్ర
- బిల్లులు ఇవ్వకుండా ఆర్థికంగా దెబ్బతీశారన్న అసంతృప్తి
- దానితో రంగంలోకి దిగిన రెడ్డి సంఘాలు
- వైసీపీకి ఎందుకు ఓటేయాలని నిలదీసిన విశాఖ రెడ్లు
- దానితో ఖంగుతిన్న రెడ్డి సంఘం నేతలు
- పల్నాడులోనూ అదే తిరుగుబాటు
- ఓటేస్తాం కానీ పార్టీని భుజానకెత్తుకోలేమని స్పష్టీకరణ
- వాలంటీర్లతోనే ఓట్లు వేయించుకోమని నిష్ఠూరాలు

(అన్వేష్)

రెడ్లు అంటే కాంగ్రెస్. కాంగ్రెస్ అంటే రెడ్లు. ఇది ఒకప్పుడు. వైసీపీ ఆవిర్భవించిన తర్వాత రెడ్లంటే వైసీపీ. వైసీపీ అంటే రెడ్లు. ఇదీ లెక్క. రెడ్డి సామాజికవర్గం ఉమ్మడి రాష్ట్రంలో సాంప్రదాయకంగా కాంగ్రెస్‌కు, మానసిక మద్దతుదారుగా కొనసాగింది. రాష్ట్ర విభజన తర్వాత.. వైఎస్ తనయుడు జగన్ వైసీపీ స్థాపించిన వైసీపీని రెడ్లు సొంతం చేసుకున్నారన్నది తిరుగులేని నిజం.

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, తమను అందలం ఎక్కిస్తారని గ్రామ-పట్టణ స్థాయి రెడ్లు ఆశించారు. ఆ అంచనాతోనే గత ఎన్నికల్లో సొంత డబ్బు ఖర్చు చేసి, పార్టీని గె లిపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తమ పరిధిలో కాంట్రాక్టు పనులు చేసుకుని, ఆర్థికంగా లాభపడవచ్చని గ్రామాలను శాసించే రెడ్లు ఆశించారు. కానీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే వారి ఆశలు ఆవిరయ్యాయి.

జగన్ తన చుట్టూ ఉన్న కొందరు ధనిక రెడ్లు, పారిశ్రామికవేత్తలకు మినహా గ్రామ-పట్టణ స్థాయిలోని తమ లాంటి రెడ్లను పట్టించుకోవడం లే దని భావించారు. గ్రామాల్లో సొంత ఖర్చులతో నిర్మించిన రోడ్లు, ఇతర పనులకు బిల్లులు ఇవ్వలేదు. దానితో అప్పులవారి బాధ ఎక్కువై, చాలామంది రెడ్డి సర్పంచులు గ్రామాలు వదలి హైదరాబాద్ వెళ్లి కూలీ పనులు చేసుకున్న అవమానకర పరిస్థితి.

అప్పుల బాధకు తాళలేక అనేక మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటే, అందులో 40 శాతం రెడ్లే కావడం గమనార్హం. దానితో పేరుకు రెడ్డిరాజ్యం అన్న ప్రచారం ఉన్నప్పటికీ, వాస్తవంలో మాత్రం తాము అనాధలుగా మిగిలిపోయామన్న ఆక్రోశం రెడ్లలో నాటుకు పోయింది. నిజానికి కొన్ని దశాబ్దాల నుంచి గ్రామాలు, మండలాల్లో రెడ్ల పెత్తనమే ఎక్కువ. ఇతర కులాలతో కలిసిపోయే తత్వం రెడ్లలో ఎక్కువ. అది మిగిలిన అగ్రకులాల్లో కనిపించదు. అందరినీ అక్కా-బావ-బాబాయ్ అని పిలిచే రెడ్లంటే మిగిలిన కులాలకూ ఎనలేని అభిమానం.

గ్రామాల్లో ప్రజలు తమకు ఏ చిన్న సమస్య వచ్చినా.. వారు ఏ పార్టీకి చెందినవారయినప్పటికీ, గ్రామంలోని రెడ్డిగారి ఇంటికే వెళ్లేవారు. వారు కూడా పట్టణాల్లో తమ పలుకుబడి ఉపయోగించి ఆ పనులు చేసేవారు. చాలా సందర్భాల్లో సొంత డబ్బులు కూడా ఖర్చుపెట్టుకుని, గ్రామాలపై తమ పట్టు నిలబెట్టుకునే వారు. సహజంగా రెడ్లను పొగిడితే పొంగిపోతారని, ప్రతిష్ఠ కోసం ఏమైనా చేస్తారన్న పేరుంది.

అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, రెడ్లకు గ్రామాల్లో ఆ పలుకుబడి పోయింది. గౌరవం పోయింది. నమస్కారం పెట్టే దిక్కులేదు. ఇక మునుపటిలా ఇళ్లకు వచ్చేవారెవరూ లేరు. కారణం జగన్ తీసుకువచ్చిన వాలంటీ రు వ్యవస్థ. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీరును నియమించడంతో, ప్రజలెవరూ రెడ్ల దగ్గరకు వెళ్లడం మానేశారు. అన్ని పనులూ వాలంటీర్లే చేస్తుండటంతో, గ్రామాలు-పట్టణాల్లో రెడ్ల పెత్తనం పూర్తిగా పోయింది. దానితో రెడ్లు కొన్ని దశాబ్దాలుగా రాజకీయంగా కాపాడుకుంటూ వస్తున్న ఆధిపత్యం-గౌవరానికి గండిపడింది.

ఇది రెడ్డి సర్పంచులు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ఆత్మాభిమానం దెబ్బతినేందుకు కారణమయింది. ఎన్టీఆర్-చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా తమ గౌరవానికి భంగం కాలేదని రెడ్లు బహిరంగంగానే చెబుతున్నారు. కానీ 'తమ రెడ్డి' అనుకున్న జగన్ పాలనలోనే, తమ రాజకీయ జీవితం సమాధి అవుతుందని కలలో కూడా అనుకోలేదని, రెడ్లు బాహాటంగానే చెబుతున్నారు. టీడీపీ హయాంలోనే తమకు విలువ-గౌరవం ఉండేదని, కానీ జగన్ వచ్చిన తర్వాత, గ్రామాల్లో రెడ్లకు విలువ లేకుండా చేశారన్న ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది.

దీనిని గ్రహి ంచిన రెడ్డి సంఘం నేతలు రంగంలోకి దిగి, వైసీపీపై రెడ్ల వ్యతిరేకతను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రెండురోజుల క్రితం విశాఖలో ఒక రెడ్డిసంఘ అధ్యక్షుడు నిర్వహించిన రెడ్ల ఆత్మీయ సమావేశంలో, ఆయనపై రెడ్లు సామూహికంగా విరుచుకుపడ్డారట. జగన్ వచ్చి తమను రాజకీయంగా నాశనం చేశారని, బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు పాలయ్యామని సామూహిక దాడి చేశారట.

జగన్ చుట్టూ ఉన్న విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి, పారిశ్రామికవేత్తలు, ఇతర పెద్ద రెడ్లే లాభపడ్డారు తప్ప, కిందిస్థాయిలో ఉన్న రెడ్లకు ఏం చేశారని ప్రశ్నల వర్షం కురిపించారట. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేసేది లేదని ఖరాఖండీగా చెప్పడంతో, నోరెళ్లబెట్టడం రెడ్డి సంఘ అధ్యక్షుడి వంతయిందట.

నిజానికి పల్నాడు జిల్లా మాచర్ల నుంచి నెల్లూరు వరకూ రెడ్లు 60 శాతం మంది వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం-అసంతృప్తితో ఉన్నారట. ఇక రాయలసీమలో వర్గ రాజకీయాల నేపథ్యంలో రెడ్లు, వైసీపీ-టీడీపీ వర్గాలుగా చీలిపోయారట. అయినప్పటికీ వైసీపీ వైపే కొంత మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే గత ఎన్నికల మాదిరిగా గ్రామంలో తమ పలుకుబడి వినియోగించి వైసీపీకి ఓట్లు వేయించే పరిస్థితి మాత్రం లేదు. తమ ఓటు తాము వేసుకుని, ఇళ్లలో కూర్చోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు.

'మాకు జగన్ ఏం చేయకపోయినా, కులాభిమానంతో వైసీపీకి మా ఓటు వేసి ఇంట్లో కూర్చుంటాం. గతంలో మాదిరిగా జేబు గుల్ల చేసుకుని, ఊళ్లో తిరిగి ఓట్లు వేయించే ప్రసక్తే లేదు. జగన్ మమ్మల్ని పనికిరానివాళ్లుగా భావించి వాలంటీర్లను పెట్టారు కదా? వాళ్లతోనే ఓట్లు వేయించు కోమనండి. మేమైతే అప్పటిలా భుజానేసుకుని పనిచేయం. ఒకసారి ఓడిపోతే మా విలువ ఏమిటన్నది జగన్‌కు తెలుస్తుంది" అని మాచర్లకు చెందిన ఓ వైసీపీ కీలక నేత వ్యాఖ్యానించారు.

ప్రధానంగా...తమను పక్కన పెట్టి నేరుగా ఓటర్లతో సంబంధం పెట్టుకునేందుకే, జగన్ వాలంటీరు వ్యవస్థను తెచ్చారన్న ఆగ్రహం, రెడ్డి సామాజికవర్గంలో బలంగా నాటుకు పోయింది. 'ఏమీ చేయకపోయినా రెడ్లు కులాభిమానంతో చచ్చి నట్లు తన పార్టీకే ఓటు వేస్తారని జగన్ భావిస్తున్నట్లున్నారు. అందుకే మమ్మల్ని పక్కన పెట్టి, మిగిలిన కులాలను అందలమెక్కస్తున్నారు. మైనారిటీలు ఓట్లు వేస్తే చాలను కుంటున్నారు. మేం కూడా గతంలో లెక్క అంత పిచ్చిగా ఏమీ లేం. అన్నీ గమనిస్తున్నాం. ఈసారి వైసీపీ గెలుపు కోసం పనిచేసే ప్రసక్తే లేదు. టీడీపీకి ఓటు వేయలేం కాబట్టి మా ఒక్క ఓటు వైసీపీకి వేసి ఇంట్లో కూర్చుంటాం. అదీకాకపోతే కాంగ్రెస్‌కు వేస్తాం" అని మార్కాపురం నియోజకవర్గానికి చెందిన ఓ రెడ్డినేత స్పష్టం చేశారు.

ఇదిలాఉండగా.. రాయలసీమలో వైసీపీ-టీడీపీకి ఓటు వేయటం ఇష్టంలేని రెడ్లు, ఈసారి కాంగ్రెస్‌కు వేయాలని నిర్ణయించుకున్నట్లు, రెడ్డి సామాజికవర్గంలో చర్చ జరుగుతోంది. ప్రధానంగా కడప-కర్నూలు-నెల్లూరు జిల్లాల్లో ఇలాంటి భావన ఉన్నట్లు తెలుస్తోంది. అదే నిజమైతే సీమలో కూడా, రెడ్ల ఓట్లపై వైసీపీ ఆశలు వదులుకోవాల్సిందేనని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# జనమే నారా 'లోకేష'న్

- మంగళ గిరిలో 'లోకేష్ గవర్నమెంట్'
- యువనేతకు 'రెడ్డి'కార్పెట్
- వైసీపీపై రెడ్ల తిరుగుబాటు
- ఆర్-5 జోన్ ఎత్తివేతపై లోకేష్ హామీతో జోష్
- భూముల రేట్లు పడిపోవడంపై రెడ్ల అసంతృప్తి
- దానికి జగన్ విధానమే కారణమన్న ఆగ్రహం
- ఓడినా మంగళగిరిని వీడని లోకేష్‌పై జనం సానుభూతి
- ఎమ్మెల్యే ఆర్కే పనితీరుపై జనం అసంతృప్తి
- సొంత నిధులతో లోకేష్ అభివృద్ధి పనులపై సానుకూలత
- టీడీపీ వైపు ముస్లిం, క్రైస్తవులు, దళితుల మొగ్గు
- బీసీలో 60 శాతం లోకేష్ వైపే
- ప్రచారంలో ప్రతి అపార్టుమెంటులోనూ ప్రచారం
- గెలుపు ఖాయమే.. మెజారిటీనే ముఖ్యమంటున్న తమ్ముళ్లు
- లోకేష్ మంగళ'గురి'

(మార్తి సుబ్రహ్మణ్యం)

పోయిన చోటే వెతుక్కోమన్న పెద్దల మాటను టీడీపీ యువనేత, మంగళగిరి టీడీపీ అభ్యర్థి నారాలోకేష్ ఆచరణలో అమలుచేస్తున్నారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఓడిన లోకేష్, పట్టువదలని విక్రమార్కుడిలా మంగళగిరిలోనే తిరిగి తన అదృష్టం పరీక్షించుకోవడం విశేషం. నిజానికి గత ఐదేళ్ల నుంచి, ఒక ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్న లోకేష్ పనితీరుకు వైసీపీ బెంబేలెత్తింది. విజయసాయిరెడ్డి, సజ్జల, అయోధ్య రామిరెడ్డి వంటి పెద్ద తలలను రంగంలోకి దింపింది. టీడీపీ నేతలను పార్టీలో చేర్చుకుంది. ఇన్చార్జులను, చివరకు అభ్యర్థులను కూడా మార్చింది. అయినా ఫలితం శూన్యం. అంటే జనక్షేత్రంలో లోకే ష్ ఏ స్థాయిలో మమేకమయ్యారో స్పష్టమవుతూనే ఉంది. అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకోవడంలో ఐదేళ్ల లోకేష్ శ్రమ ఫలించింది. అది ఆయన ఎన్నికల ప్రచారంలో స్పష్టంగా కనిపించింది. ప్రధానంగా గత ఎన్నికల్లో కులాభిమానంతో వైసీపీకి జై కొట్టిన రెడ్డి సామాజికవర్గం, ఇప్పుడు లోకేష్‌కు ఏకపక్షంగా దన్నుగా నిలవడం విశేషం. తాడేపల్లి, దుగ్గిరాల, ఇప్పటం, కాజా వంటి ప్రాంతాల్లో బలంగా ఉన్న రెడ్లు, ఈసారి వైసీపీని విడిచి టీడీపీకి బాహాటంగానే పనిచేస్తున్నారు. లోకేష్ 'కరకట్ట కమలహాసన్'గా ముద్దుగా పిలిచే వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిపై, రెడ్లతో పాటు మైనారిటీల్లో ఉన్న భ్రమలు తొలగిపోయాయి. అది గ్రహించినందుకే ఆళ్ల ప్రచారంలో కనిపించలేదు. ప్రధానంగా మంగళగిరిలోని రెడ్లలో ఎక్కువశాతం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. వారి ప్రభావం ఆయా గ్రామాల్లో ఎక్కువే.

ఎన్నికల ముందు అమరావతి లోనే రాజధాని ఉంటుందన్న ఎమ్మెల్యే ఆళ్ల మాటలు బూటకమని, జగన్ నిర్ణయంతో తేలిపోయింది. రాజధాని అక్కడే ఉంటే భూముల రేట్లు పెరిగి, తాము ఆర్థికంగా లాభపడవచ్చని రెడ్డివర్గం ఆశించింది. అయితే అందుకు విరుద్ధంగా.. జగన్ నిర్ణయాల వల్ల భూముల రేట్లు దారుణంగా పడిపోవడం, అసలు భూములు కొనేవారే లేకపోవడంతో రెడ్లు ఆర్థికంగా దెబ్బతిన్నారు. దానితో వైసీపీకి ఓటు వేయకూడదని, టీడీపీ అధికారంలోకి వస్తే, అమరావతిలో భూముల రేట్లకు మళ్లీ రెక్కలు వస్తాయన్న ఆశతో లోకేష్‌కు జైకొడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. దానికితోడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిలో పనులు ప్రారంభిస్తామన్న లోకేష్ హామీ కూడా వారు టీడీపీ వైపు అడుగులు వేసేందుకు కారణమయింది.

ముఖ్యంగా భూములు కొనడం-అమ్మడాన్ని నిషేధిస్తూ రూపొందించిన, ఆర్-5 జోన్‌ను ఎత్తివేస్తామని లోకేష్ ఇచ్చిన హామీతో, రెడ్డి వర్గం గంపగుత్తగా సైకిల్ ఎక్కేందుకు కారణమవుతోంది. అదీగాక గత ఎన్నికల్లో.. కులాభిమానంతో ఆర్కేకు ఓటు వేసిన రెడ్లు, ఈసారి ఆయన స్థానంలో బీసీకి ఇవ్వడంతో వైసీపీకి వైపు ఆసక్తి ప్రదర్శించడం లేదు. ప్రధానంగా జగన్ అమరావతిని దెబ్బతీసి తమను నష్టపరిచారన్న ఆగ్రహం మంగళగరి రెడ్లలో బలంగా నాటుకుపోయింది.

ఇక లోకేష్ తన ప్రచారంలో నియోజకవర్గంలోని ఒక్క అపార్టుమెంటునూ కూడా విడిచిపెట్టకుండా ప్రచారం నిర్వహించి, వారితో ముఖాముఖి మాట్లాడారు. నిజానికి అపార్టుమెంటు వాసులు, బయటకు వచ్చేందుకు ఏమాత్రం ఇష్టపడరు. అలాంటిది లోకేష్ ఏర్పాటు చేసిన ప్రతి సమావేశానికి హాజరవడంతోపాటు, తమ సమస్యలను కూడా ఏకరవుపెట్టారు. అంటే వారికి లోకేష్ ఏ స్థాయిలో దగ్గరయ్యారో స్పష్టమవుతోంది.

















నిజానికి లోకేష్ మంగళగిరిలో ఓడిపోయిన తర్వాత, సొంత నిధులతో అనేక అభివృద్ధి పనులు చేశారు. సహజంగా ఓడినవారెవరూ సొంత ఖర్చులతో పనులు చేయరు. మహా అయితే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పనులు చేయిస్తుంటారు. కానీ లోకేష్ అందుకు విరుద్ధంగా సొంత ఖర్చులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయడం, నియోజకవర్గ ప్రజలు ఆయనకు దగ్గరయేందుకు కారణమయింది.

నియోజకవర్గంలో ఎక్కడ చూసినా లోకేష్ ఉచితంగా ఇచ్చిన తోపుడుబండ్లు, కిళ్లీషాపులు, వీల్‌చైర్లు, ఐస్‌క్రీమ్ బండ్లే కనిపిస్తాయి. సెలూన్లకు కుర్చీలు, గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్లు, సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాలు, సంజీవని రథం, ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాలు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, క్రికెట్-వాలీబాల్ టోర్నమెంట్ల నిర్వహణతోపాటు.. సొంత ఖర్చులతో స్టేడియం నిర్మించడం ద్వారా యువకులకు చేరువయ్యారు.

ఇక పేదలందరికీ 2 రూపాయలకే అన్నక్యాంటీన్లు, దళిత కుటుంబాల ఇళ్లలో జరిగే పెళ్లిళ్లకు మంగళసూత్రాల పంపిణీ, తనను పెళ్లికి ఆహ్వానించిన ప్రతి ఒక్కరికీ పెళ్లికానుక, బంగారం పనిచేసే కార్మికులకు హెల్త్ స్కీం, రంజాన్‌తూఫా, ఉగాది కానుకలు, క్రిస్మస్ కానుకలు, నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఉన్న చేనేతలకు నూలు వడికే రాట్నాల పంపిణీ, చనిపోయిన కుటుంబాలకు మట్టి ఖర్చులు, పేదలకు వైద్య ఖర్చులు భరిస్తున్నారు.

ఒక్కముక్కలో చెప్పాలంటే.. ఎమ్మెల్యే కాకపోయినా.. పార్టీ అధికారంలో లేకపోయనా లోకేష్ మంగళగిరిలో చిన్న సైజు ప్రభుత్వం నడుపుతుండటమే ఆశ్చర్యం. ఈవిధంగా నియోజకవర్గంలో ఏ ఒక్క వర్గాన్నీ విడిచిపెట్టకుండా సొంత నిధులతో అందరి సంక్షేమాన్ని కాపు కాస్తున్న లోకేష్ గెలవడం ఖాయం. మెజారిటీ ఎంతన్నదే ముఖ్యమన్నది ఇప్పుడు మంగళగిరి మాట.

# సీమ సం'గతే'మిటి సారూ?!



అందరూ ఒక్కటై 52 సీట్లకు గాను 49 సీట్లు వైసీపీకి కట్టబెట్టిన రాయలసీమలో.. సీమ బిడ్డగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా.. ప్రధాన సమస్యల పట్ల కనీస స్పందన లేకుండా.. అందరూ ఒక్కటై నన్ను ఓడించడానికి ప్రయత్నిస్తున్నారు అన్నాడు. ఇంట్లో, బయట, సింకు అన్నాడు. సిద్ధాంతాల మధ్య యుద్ధం అన్నాడు. ఇలా తనపై సెంటిమెంటు కురిపించే ప్రయత్నాలు చేస్తున్న సీఎం జగన్, తాను పుట్టిన సీమకు.. తనను సీఎంను చేసిన సీమకు ఏం చేశారో మాత్రం, ఇప్పటిదాకా ఒక్క వేదిపైనా చెప్పకపోవడమే వింత. జగన్ పట్టించుకోని.. పల్లెత్తు ప్రస్తావించని సీమ రోదన ఓసారి చూద్దాం.

- రాయలసీమ నీటి సమస్య గురించి ఒక్క మాట లేదు.
- సీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం గురించి డైలాగులు లేవు.
- 102 ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు ఎందుకు ప్రీక్లోజర్ అయ్యాయో తెలియదు.
- సొంత జిల్లాల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ గురించి ఊసే లేదు.
- డ్రిప్ ఇరిగేషన్ ఎందుకు ఎత్తేసావు అంటే సమాధానం రాలేదు.
- కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏమైందో చెప్పలేదు.
- కర్నూల్ మెగా సీడ్ పార్క్ ఎందుకు వెళ్ళిపోయిందో చెప్పలేదు.
- పది వేల మందికి ఉపాధిని ఇచ్చే అమర్ రాజాని ఎందుకు గెంటేసాడో చెప్పలేదు.
- జాకీ కంపెనీ ఎందుకు వెళ్లిపోయిందో చెప్పలేదు.
- పెద్దిరెడ్డి కొట్టేస్తున్న కొండల గురించి మాట్లాడలేదు.
- పనులు లేక సీమ ప్రజలు వలస వెళ్తుంటే, సమాధానం ఉండదు.
- హంద్రీ నీవా, గాలేరు నగిరి ఏమైందో స్టేటస్ లేదు.
- అన్నిటికీ మించి, సీమలో(కర్నూల్) పెట్టే న్యాయ రాజధాని అడ్రెస్ చెప్పలేదు !

- ప్రదీప్. నందిగామ

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 12, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం






# జనాలకు జగన్ 'ధరా'ఘాతం!

- సామాన్యులకు నిత్యం కూర'గాయాలు'
- కరెంటు షాకులతో ఖజానా నింపేసుకున్న వైసీపీ సర్కారు
- 9 సార్లు జనాలకు జగన్ కరెంటుషాకులు
- టీడీపీ హయాంలోనే తక్కువ ధరలు
- బాబు హయాంతో పోలిస్తే జగన్ జమానా రేట్లే అత్యధికం
- వైసీపీ పాలనలో వందశాతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు
- ఉప్పు, పప్పు, నూనె, కూరగాయలు, పెట్రోలు, డీజిల్ ధరలు పదింతలు
- అన్ని రాష్ట్రాలు పెట్రో ధరలు తగ్గించినా పట్టించుకోని జగన్ సర్కార్
- గుబగుయ్యిమంటున్న ఇసుక, బియ్యం, పప్పు, ఇంటిపన్నులు
- చెత్తపన్ను వేసిన ఏకైక సీఎం జగన్ అని మహిళల మండిపాటు
- పేద, మధ్య తరగతికి కరెంటు షాకులు
- ఒక్కో ఇంటికి సగటున వెయ్యి నుంచి రెండువేల కరెంటు బిల్లు
- చంద్రబాబు హయాంలో కరెంటు బిల్లు 350 రూపాయలే
- ఐదేళ్ల బాబు పాలనలో పెరగని బస్సు చార్జీలు
- జగన్ జమానాలో నాలుగుసార్లు పెంచిన వైనంపై సామాన్యుల ఆగ్రహం
- టీడీపీ హయాంలోనే ధరలు తక్కువని గుర్తు చేస్తున్న మహిళలు
- జగన్‌కు కనిపించని జనా'ధర'ణ

(మార్తి సుబ్రహ్మణ్యం)

'జగనన్న నే రుగా అక్కచెల్లెమ్మల అకౌంట్లకు డబ్బులేస్తున్నాడు. కాబట్టి వైసీపీకి మహిళల ఓట్లు గంగగుత్తగా పడటం ఖాయం'

' డబ్బులు తీసుకున్న కృతజ్ఞతతో మహిళలు జగనన్నకే ఓట్లు వేస్తారు'

' గతంలో ఏ ప్రభుత్వం ఇట్లా నేరుగా మహిళల అకౌంట్లకు డబ్బులు వేసింది చెప్పండి? అందుకే ఎవరు ఓట్లు వేసినా వేయకపోయినా, జగనన్నకు మహిళల ఓట్లు దండిగా పడతాయి'

– ఇవీ వైసీపీ వర్గాలతోపాటు, ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న ఆ పార్టీ ప్రాయోజిత యూట్యూబ్–సోషల్‌మీడియా 'జనరలిస్టు'ల సూత్రీకరణకు ఇదొక ప్రాతిపదిక. వారికే కాదు బయట నుంచి చూసే వారికి సైతం.. 'అవును నిజమే కదా' అనిపించే ఒక కోణం. కానీ అది ఒక కోణమే. మరి రెండో కోణంలో 'ఒక చేత్తో ఇచ్చి రెండో చేతితో గిచ్చే' దోపిడీ విధానమేనన్న విషయం, మహిళా లోకానికి చాలా ఆలస్యంగా అర్ధమవుతోంది. అది కూడా.. కూటమి నేతలు ఆ దోపిడీ ఎలా అన్నది, అరటిపండు వలిచి పెటినట్లు వివరించడం వల్ల! ఆ ప్రకారంగా ఇప్పటి జగన్ జమానాతో పోలిస్తే, అప్పటి చంద్రబాబు సర్కారు వందరెట్లు మేలన్న భావన, మహిళలలో స్థిరపడిపోయింది.

కారణం గత ఐదేళ్లు–అంతకుముందు బాబు పాలనను చూసిన అనుభవం! అదేమిటో–ఎలాగో ఓసారి చూద్దాం.

జగన్ సర్కారులో మహిళల అకౌంట్లకు నేరుగా డబ్బులు వేస్తున్నారన్న పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. ఒక్కో కుటుంబానికి 75 వేల నుంచి లక్ష రూపాయలు, లబ్ధిచేకూరుతోందన్న ప్రచారం కూడా తారాస్థాయిలో లేకపోలేదు. కాబట్టి ఆ కృతజ్ఞతతో మహిళలు వైసీపీకి ఓట్లు వేస్తారన్న అంచనా కనిపిస్తోంది. అది సహజమే. అటు మహిళలు కూడా తమకు డబ్బులిచ్చి మేళ్లు చేస్తున్న జగనన్న పట్ల, కృతజ్ఞతగా ఉంటారన్న భావన కూడా ఉంది. అదీ నిజమే. అయితే.. ఇదంతా కొద్దినెలల క్రితం వరకూ మాత్రమే. అంటే తమకు అమ్మఒడి ఇచ్చి, అదే చేత్తో 'నాన్నతడి' పేరుతో జేబుగుల్ల చేస్తున్నారని తెలియనంతవరకే! గుప్పిట విప్పనంతవరకే రహస్యం కదా?

ఇప్పుడు మహిళలు జగనన్న సర్కారు తమకు ఎంత ఇచ్చి, ఆ పేరుతో ఎంత దోపిడీ చేస్తుంది? చంద్రబాబు హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు ఎంత ఉంటే, జగన్ జమానాలో అవి ఎన్ని రెట్లు పెరిగాయి? కరెంటు చార్జీలు ఎన్నిసార్లు పెంచారు? బస్సు చార్జీలు ఎంత పెంచారు? ఇవన్నీ లెక్కవేసుకుంటే.. చంద్రబాబు హయాంలో కంటే కొన్ని ధరలు పది నుంచి ఎనభైశాతానికి పెరిగినట్లు మహిళలకు అర్ధమయింది. ఇక చెత్తపన్ను వంటి బాదుడు సరేసరి. ఆ ప్రకారంగా జగన్ కంటే చంద్రబాబు పాలన.. వందరెట్లు మేలన్న నిర్ణయానికి మహిళాలోకం వచ్చేసిన ట్లు కనిపిస్తోంది. అంటే జగనన్న ఇచ్చేది గోరంత. కొట్టేసేది కొండంత అని తెలుసుకున్నారన్నమాట.

అంటే.. ఉదాహరణకు వాహనమిత్ర పేరుతో 10 వేలు ఇచ్చి.. అదే చేత్తో పెట్రోల్–డీజిల్ ధరలు పెంచారు. ఇక పోలీసు చలాన్లు, మద్యం ధరలు, గ్రీన్‌టాక్సు పెంచడం ద్వారా.. ఏడాదికి లక్ష రూపాయలు ఇంకో చేత్తో గుంజేస్తున్నారన్న మాట. నిజానికి ఇది జాగ్రత్తగా పరిశీలిస్తేగానీ అర్ధం కాదు. కానీ చూసేవారికి వాహనమిత్ర పేరుతో ఆటోడ్రైవర్లకు 10 వేలు ఇస్తున్నారన్న ప్రచారమే కనిపిస్తుంది. తమకు పదివేలు ఇచ్చి.. లక్ష రూపాయలు పిండుతున్నారన్న విషయం వారికి జ్ఞానోదయం అయ్యేసరికి, మళ్లీ ఎన్నికలు కూడా వచ్చేశాయి. ఇది జగన్ పరోక్ష బాదుడికి ఒక ఉదాహరణ మాత్రమే.

చంద్రబాబు–జగన్ హయాంలో కొన్ని నిత్యావసర వస్తువుల ధరల తేడా పరిశీలిస్తే.. మహిళల అభిప్రాయం నిజమేననిపించక మానదు. బాబు హయాంలో వంద రూపాయలున్న ఒక వస్తువు, జగన్ జమానాలో 300 రూపాయలకు పెరిగిందన్నమాట.

నిత్యావసరాల కోసం రూ.2000 ఖర్చు చేస్తే..

| X.జగన్ పాలనలో కుటుంబంపై పెరిగిన భారం (సంవత్సరానికి) | | | |
|---|---|---|---|
| అంశం | 2018 | 2022 | భారం |
| నిత్యావసర వస్తువుల ధరలు(30%+) | 3000★12 =36,000 | 48,000 | 12,000 |
| పెట్రోల్/డీజిల్ | 2000★12=24,000 | 36,000 | 12,000 |
| మద్యం (2 క్వార్టర్లు) | 3600★12=43,200/21,600 | 9000★12= 108000 | 32,400/64800 |
| విద్యుత్ ఛార్జీలు | 300★12 =3,600 | 500★12=6000 | 2,400 |
| అప్పుల భారం | 1.86/5/140=26,428 | 3.64/2.5/140=1,04,000 | 77,572 |
| | | | |
| రద్దు చేసిన పథకాలతో నష్టం | | | |
| సున్నా వడ్డీ, గృహ నిర్మాణ సహాయం, అన్నదాత సుఖీభవ, పండుగ కానుకలు, పెళ్లి కానుక, సైకిళ్లు, చంద్రన్న బీమా, విదేశీ విద్య, కోచింగ్ సంటర్స్, కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు, హైదరాబాద్ లోని ఉమ్మడి ఆస్తులు, మొదలైన 46 పథకాలు | రూ.లక్ష–రూ.2లక్షల ప్రయోజనం | అమ్మఒడి =14,000<br>చేయూత =18,750<br>వృత్తి సహాయం 10,000<br>మొత్తం =42,750 | |

ప్రస్తుతం రూ.3500 – రూ.5000 వేలు ఖర్చవుతోంది.

వంట గ్యాస్ 2018లో రూ.750 ఉంటే ప్రస్తుతం రూ.1200 అయింది.

కూరగాయలు గతంలో నెలకు రూ.500 సరిపోతే ఇప్పుడు రూ.1000 సరిపోవడం లేదు.

పాలు అప్పట్లో లీటర్ రూ.60 ఉంటే ఇప్పుడు రూ.80 అయ్యాయి.

25 కిలోల బియ్యం అప్పట్లో రూ.1000 ఉంటే ఇప్పుడు రూ.1400కు పెరిగాయి.

పెట్రోల్ లీటర్ రూ.76 నుండి రూ.112కి, డీజిల్ రూ.68 నుండి రూ.100 పెంచారు.

రూ.500 ఉండే కరెంటు బిల్ రూ.2000 అయింది.

ఆర్టీసీలో మినిమం టికెట్ రూ.5 ఉంటే ప్రస్తుతం రూ.10 చేశారు.

ఈ లెక్కన గతంలో నెలకు సగటున అన్ని ఖర్చులూ రూ.5–6వేలు అయితే.. ఇప్పుడు రూ.10వేలకు చేరింది.


ఇలా సామాన్య కుటుంబంపై సగటున నెలకు రూ.10 వేలు అదనపు భారం మోపారు.

### ఈ ప్రశ్నకు బదులేదీ?

- అప్పట్లో పెట్రోల్ డీజిల్ పై వ్యాట్ 32 శాతం ఉంటే ప్రస్తుతం 35 శాతానికి పెంచింది జగన్ రెడ్డి కాదా?
- గ్యాస్‌పై 14 శాతం ఉన్న వ్యాట్ 24 శాతానికి పెంచిన ఘనత జగన్ రెడ్డిది కాదా?
- కిలో కందిపప్పుపై రూ. 27 పెంపు, కిలో పంచదార పై ఏకంగా రూ.14 పెంచింది జగన్ రెడ్డి కాదా?
- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దాదాపు 9 సార్లు ఛార్జీలు పెంచారు.
- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక్క యూనిట్ విద్యుత్ అదనంగా ఉత్పత్తి చేయలేదు.
- కానీ, రూ.64 వేల కోట్ల విద్యుత్ భారాలు సామాన్యులపై మోపారు.
- పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ పెంచి పేదల జేబులు గుల్ల చేస్తున్నారు.
- ఎక్సైజ్ డ్యూటీ (రూ.7) తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకోగా, దేశంలోని 23 రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాయి.
- పెట్రోల్ డీజిల్ ధరలు కూడా తగ్గాయి. ఏపీలో మాత్రం రూపాయి కూడా తగ్గించలేదు.
- జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్ పై ఉండే వ్యాట్ ను 14.5 శాతం నుండి 24.5 శాతానికి పెంచి గ్యాస్ పై వంట అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి కల్పించారు.
- మద్యం..........రూ.60 క్వార్టర్ రూ.180కి అమ్మకం.
- విద్యుత్..........9 సార్లు ఛార్జీల పెంపు
- ఆర్టీసీ ఛార్జీలు...అడ్డగోలుగా పెంపు రూ.2000 కోట్ల భారం
- ఇసుక......ట్రాక్టర్ రూ.5వేలు, లారీ రూ.50వేలు చేశారు.
- సిమెంటు........రూ.320 నుండి రూ.420కి పెంచారు.
- ఫైబర్ నెట్.......రూ.150 నుండి రూ.350 చేశారు
- వృత్తిపన్ను(రూ.1,250 నుండి రూ.2000కు), జర్నలిస్టులకు రూ.2400తో (రూ.161 కోట్లు)
- వాహన రిజిస్ట్రేషన్ ఛార్జీలు డబుల్ చేయడం ద్వారా రూ.400 కోట్లు
- వాహన జరిమానాలు (రూ.750 నుండి రూ.40వేల మధ్య)

### జుట్టు పన్ను ఒక్కటే మిగిలింది: ఎమ్మెల్సీ అనురాధ

"అప్పట్లో ఔరంగజేబు జుట్టుపై పన్ను వేశారని చరిత్రలో చదివాం. కానీ జగన్ పాలనలో అది ఒక్కటి తప్ప అన్ని బాదుళ్లూ బాదారు. ఆ ఒక్క పుణ్యం కూడా కట్టుకుంటే జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు.



మహిళలు మళ్లీ జగన్‌కు ఓటు వేస్తే ఈసారి జుట్టుపైనా పన్ను వేస్తారు. జగన్‌రెడ్డి హయాంలో వందశాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా కూడా, మహిళలు వైసీపీకి ఓట్లు వేస్తారని వాదించే మూరులకు బాబు–జగన్ పాలనలోని రేట్లే ఉదాహరణ" అని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వ్యాఖ్యానించారు.




# కూటమి వైపే కొత్త ఓటర్లు!

- మొత్తం ఓటర్లు 4,08,07,256 మంది
- మహిళా ఓటర్లు 2,07,065 మంది
- పురుష ఓటర్లు 2,00,09,275 మంది
- సర్వీసు ఓటర్లు 67,434
- థర్డ్ జెండర్ ఓటర్లు 3482 మంది
- కొత్తగా నమోదయిన యువ ఓటర్లు 8.13 లక్షల మంది
- ముసాయిదా తర్వాత పెరిగిన కొత్త ఓటర్లు ద 5.08 లక్షల మంది
- నిరుద్యోగులు, యువకులు ఎన్డీఏ వైపే
- జగన్ హయాంలో రాని పరిశ్రమలు
- వచ్చినవే వెనక్కి వెళ్లిన వైనం
- బాబు వస్తేనే కొత్త కంపెనీలు వస్తాయన్న ఆశ
- పంచడమే తప్ప ఉద్యోగాలు లేవన్న అసంతృప్తి
- అమరావతి నిర్మిస్తే లక్షల ఉద్యోగాలు వచ్చేవన్న భావన
- జగన్ పనితీరుపై ఉత్తరాంధ్ర, కోస్తా నిరుద్యోగుల ఆగ్రహం

" ప్రజలు రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించుకుని కడుతున్న పన్నును పప్పు బెల్లాల్లా ఓట్ల కోసం ఇతరులకు పంచడం తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమిటి? మేం కట్టిన పన్నును ఇతరులకు ఉచితంగా పంచే అధికారం ఎవరిచ్చారు? అసలు ప్రజలు మాకు ఉచితంగా ఇవ్వమని ఏమైనా అడిగారా? ఈ ఐదేళ్లలో కొత్తగా ఎవరికైనా ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా? ఉన్న కంపెనీలను వెనక్కి పంపించడమేనా ఈ ప్రభుత్వ గొప్పతనం? మళ్లీ మేం హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు వెళ్లడానికి కారణమెవరు? అమరావతిలో రాజధాని నిర్మిస్తే ఎన్ని లక్షల ఉద్యోగాలు వచ్చేవి? అయినా పన్నులతో వసూలయిన డబ్బును పంచడానికి సీఎం ఎందుకు? బటన్లు నొక్కడానికి చప్రాసీ అయినా సరిపోతారు కదా? అందుకే మేం ఈ ప్రభుత్వానికి ఓటేయం. మళ్లీ చంద్రబాబు వస్తే కంపెనీలు వస్తాయన్న నమ్మకం మాకుంది"

**- ఇదీ ఏపీలో కొత్తగా నమోదయిన యువ ఓటర్లు, నిరుద్యోగుల మనోగతం.**

(మహానాడు, ప్రత్యేక ప్రతినిధి)

ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు కీలకపాత్ర పోషించబోతున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత నమోదయిన కొత్త ఓటర్లు.. టే గత చంద్రబాబు పాలనను చూసిన యువకులు– నిరుద్యోగులు– అప్పటి కొత్త ఓటర్లు.. ఇప్పుడు ఐదేళ్లలో జగన్ పాలనను పరిశీలిస్తూ, కొత్తగా నమోదయిన కొత్త ఓటర్ల సంఖ్య కోటి 10 లక్షల మంది అన్నది ఒక అంచనా.

గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు, అనేక కంపెనీలు ఏపీకి తరలివచ్చాయి. దానికోసం ఆయన కాళ్లకు బలపాలు కట్టుకుని పారిశ్రామికవేత్తల చుట్టూ తిరిగారు. చివరకు తన స్థాయి తగ్గించుకుని మరీ, వారిని తన కారులో ఎయిర్‌పోర్టు వరకూ వెళ్లి వీడ్కోలు పలికిన సందర్భాలు బోలెడు.

విశాఖ, విజయవాడ, మంగళగిరి, కర్నూలు, అనంత పురం వంటి ప్రాంతాల్లో జాతీయ–అంతర్జాతీయ పరిశ్రమలు, స్టార్టప్ కంపెనీలు కుప్పలు తెప్పలుగా వచ్చాయి. ఫలితంగా ఉత్తరాంధ్ర–కోస్తా నిరుద్యోగ యువకులకు, బయట రాష్ట్రా లకు వెళ్లే పని తప్పింది. రాయలసీమ నిరుద్యోగులకు చెన్నై, బెంగళూరుకు వలస పోవాల్సిన పనిలేకుండా పోయింది. అమరావతి ప్రాంతంలో కొత్త భవన నిర్మాణాల వల్ల సివిల్ ఇంజనీర్లకు చేతినిండా పని ఉండేది.

కానీ వైసీపీ అధినేత జగన్ అధికారంలోకి రావడంతో, బాబు హయాంలో వచ్చిన కంపెనీలన్నీ ఒక్కొక్కటిగా పక్క రాష్ట్రాలకు పరుగులు పెట్టడం ప్రారంభించాయి. ప్రధానంగా విశాఖలో బాబు హయాంలో వచ్చిన కంపెనీలన్నీ, దాదాపు పక్కరాష్ట్రాలకు వెళ్లిపోయాయి. గల్లా జయదేవ్‌కు చెందిన అమరరాజా కంపెనీ హైదరాబాద్‌కు తరలివెళ్లిన విషాదం. ఇలాంటి కంపెనీలు కోకొల్లలు.

ఏ పరిశ్రమలయినా ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి తరలిపోతే పాలకులు సిగ్గుపడి, దిద్దుబాటు చర్యలు చేపడతారు. కానీ ప్రభుత్వ సలహాదారు సజ్జల లాంటివారు మాత్రం ఆ కంపెనీలను మేమే వెళ్లమంటున్నామని వ్యాఖ్యా నించారంటే, పాలనపై వారికున్న అవగాహన ఏమిటన్నది తేలిపోయింది. ఒక కంపెనీ కట్టే వివిధ పన్నులతో, సర్కారు ఖజానాకు వందలకోట్లు జమ అవుతాయన్న కనీస స్పృహ కూడా పాలకులకు లేకపోవడమే వింత.

ఇక బాబు హయాంలో హైదరాబాద్ నుంచి తరలివచ్చిన వందల స్టార్టప్ కంపెనీలన్నీ ..జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, అంతే వేగంగా హైదరాబాద్‌కు తరలివెళ్లిన వైనం. బాబు హయాంలో రియల్‌ఎస్టేట్ పంచకల్యాణి గుర్రంలా విస్తరించింది. ఫలితంగా వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి లభించింది. విజయవాడ, విశాఖ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు వంటి జిల్లాల్లో నివసించే నిరుద్యోగ యువకులకు, బాబు హయాంలో విస్తరించిన రియల్‌ఎస్టేట్ గొడుగు పట్టింది. కానీ జగన్ అధికారంలోకి రాగానే రియల్‌ఎస్టేట్ రంగం కుప్పకూలింది. ఫలితంగా ఏపీ నిరుద్యోగ యువత మళ్లీ పొట్టచేత పట్టుకుని హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు వలస వెళుతున్న విషాద దృశ్యం. జగన్ అధికారంలోకి రాగానే దాదాపు 16 లక్షల మంది, తమ గ్యాస్ సిలెండర్లను హైదరాబాద్‌కు మార్చుకున్నారంటే.. జగన్ జమానా ఏ స్థాయిలో వలసకు కారణమవుతుందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదన్నది విశ్లేషకుల వ్యాఖ్య.ప్రధానంగా కొత్తగా ఓటు హక్కు పొందిన మహిళలు జగన్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నట్లు కనిపిస్తోంది.


'ఈసారి పొరపాటున ఖర్మకాలి మళ్లీ జగన్ వస్తే కృష్ణా జిల్లా వాళ్లు సూర్యాపేట నుంచి.. గుంటూరు జిల్లా వాళ్లు నాగార్జున సాగర్, మిర్యాలగూడ నుంచి, అనంతపురం వాళ్లు బెంగళూరు వైపు, నెల్లూరు జిల్లా వాళ్లు చెన్నైకు వలస వెళ్లడం ఖాయం. ఇప్పటికే పెట్రోలు–డీజిల్ కోసం ఆ రాష్ట్రా లకు వెళ్లి కొట్టించుకుంటున్నారు. రేపు జగన్ వస్తే మొత్తం నిరుద్యోగ యువతనే, గంపగత్తగా ఆయా రాష్ట్రాలకు వలస వెళ్లడం ఖాయమ'ని ఐటీరంగ నిపుణుడొకరు విశ్లేషించారు.

ప్రధానంగా తాము పన్నుల రూపంలో కట్టిన డబ్బులను జగన్ తన ఓట్ల రాజకీయం కోసం పప్పుబెల్లాల మాదిరిగా పంచిపెట్టడాన్ని కొత్త ఓటర్లు, నిరుద్యోగ యువత జీర్ణించుకోలేకపోతున్నారు. సంపద పంచడం గొప్పతనం కాదు. సృష్టించడమే గొప్ప. పునరుత్పాదనకు అవకాశం లేని పథకాలు ఎందుకు? జనాలకు పనికల్పించాలే తప్ప సోమరిపోతులను చేస్తే సమాజంలో చైతన్యం ఎక్కడినుంచి వస్తుంది? అప్పులు తీర్చడానికి మళ్లీ కొత్త అప్పులు చేసి,వాటి ని మళ్లీ మాపై రుద్దితే అది పాలన అనిపించుకుంటుందా?" అని కొత్త ఓటర్లు ప్రశ్నిస్తున్నారు.

ఈ ఐదేళ్లలో జగన్ సర్కారు చేసిన అప్పులు రోజూ రచ్చ అవడం కూడా కొత్త ఓటర్లు, నిరుద్యోగ యువకులు, ఎన్డీయే వైపు చూసేందుకు కారణమవుతోంది. దీనికి జగన్‌కు అనుభవం లేకపోవడం, సరైన సలహాదారులు లేకపోవడం, ఎవరి సూచనలు వినకపోవడమే కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. బూతులు మాట్లాడే వారిని మంత్రులుగా నియమించడాన్ని యువత, విద్యాధికులు జీర్ణించుకోలేక పోతున్నారు.

ప్రధానంగా సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టడం, తాగుబోతులను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేయడాన్ని విద్యాధికులు–నిరుద్యోగులు–కొత్త ఓటర్లు తీవ్రంగా వ్యతిరేకి స్తున్నారు. సచివాలయాన్ని తాకట్టు పెడితే తప్పేమిటన్న మాజీ మంత్రి కొడాలి నాని ప్రకటనపై యువకుల్లో ఆగ్రహం వ్యక్తమయింది. జగన్ మళ్లీ గెలిస్తే సులభ్ కాంప్లెక్సులనే కాదు, తమ ఇళ్లను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేస్తారన్న వ్యంగ్య వ్యాఖ్యలు వారి నుంచి బాహాటంగానే వినిపిస్తున్నాయి.

జగన్ అసమర్ధ నిర్వాకం వల్ల చివరకు ప్రభుత్వ ఉద్యో గులు, పెన్షనర్లకు సైతం సక్రమంగా జీతాలివ్వలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'పాలకుడికి విజన్ ఉండాలి. ఆదాయం–ఖర్చుపై అవగాహన ఉండాలి. అభివృద్ధి–సంక్షేమం అనేవి సమాంతరంగా ఉండాలి. సంక్షేమానికి డబ్బు ఖర్చు పెడితే అభివృద్ధి ఆగిపోతుందన్న కనీస స్పృహ పాలకులకు ఉండాలి.



ఉదాహరణకు ఒక ప్రాంతంలో రోడ్లకు డబ్బు ఖర్చు పెడితే, అక్కడ భూమి విలువ పెరుగుతుంది. వ్యాపారాలు పెరిగి అది ఉపాధికి దోహదపడుతుంది. అది పాత సీఎం చంద్రబాబులో కనిపించిన విజన్. కానీ జగన్ అసలు ఆ రోడ్డు వేయడం వృధా. ఆ డబ్బును ఓట్ల కోసం పంచుదా మన్న కోణం. జగన్ ప్రభుత్వంలో పనులుచేసిన కాంట్రాక్టర్లు అడుక్కుతింటున్నారు. ఎవరికీ బిల్లులు ఇవ్వడం లేదు. రాష్ట్రంలో ఒక్క రోడ్డైయినా బాగుందా? పనిచేయడానికి కాంట్రాక్టులెవరైనా ముందుకువస్తున్నారా?

అదే అనుభవం ఉన్న నేతకు, అనుభవం లేని నేతకు ఉన్న తేడా. ఒకసారి అవకాశం ఇస్తేనే జగన్ ఖజానాను ఊడ్చిపెట్టి అప్పులకుప్పగా మార్చారు. ఇంకో అవకాశం వస్తే రాష్ట్రంలోని ఇళ్లను కూడా తాకట్టుపెడతారేమో? ఆయన ఇంకోసారి సీఎం అయితే ఏపీలో వ్యాపారులు, ఉద్యోగులు, మాలాంటి నిరుద్యోగులు, పక్క రాష్ట్రాలకు పారిపోవడం ఖాయమని" విశాఖకు చెందిన ఓ నిరుద్యోగి విశ్లేషించారు.

మొత్తంగా గత ఐదేళ్లక్రితం కొత్తగా ఓటర్లుగా నమోద యిన యువకులు.. నేడు కొత్తగా నమోదైన యువ ఓటర్లు చంద్రబాబు–జగన్ పాలనాతీరుపై బేరీజు వేసుకుని.. అనుభవం లేని నాయకుడు పాలకుడయితే అప్పులు–అమ్మ కాలు–తాకట్టు తప్ప మరేమీ చేయలేరన్న నిశ్చితాభిప్రాయానికి వచ్చినట్లు స్పష్టమవుతోంది. ఆ కారణంతోనే వారంతా ఎన్డీయే వైపు చూస్తున్నట్లు కనిపిస్తోంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



2024 ఎన్నికల స్పెషల్

# క్రేజు పాయె.. కామెడీలా మారె!

- పాపం ఉద్యోగులు
- ఉద్యోగసంఘ నేతలకు పోయిన విలువ
- బాబు హయాం వరకూ వెలిగిన సంఘాలు
- జగన్ జమానాలో కరిగిపోయిన వైనం
- బాబు హయాంలో నేతలకు ఎప్పుడంటే అప్పుడు అపాయింట్మెంట్లు
- జగన్ జమానాలో నేతల ముఖం చూడని అవమానం
- బాబు హయాం వరకూ పాలకులను బెదిరించిన సంఘాలు
- జగన్ హయాంలో జీతాల కోసం దేబిరించే దయనీయం
- భజన సంఘాల్లా మారిన కొన్ని ఉద్యోగ సంఘాలు

(ఎం.ఎస్ రాజు)

ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులంటే పాలకులకు హడల్. ఇక ఉద్యోగ సంఘ నేతలంటే వణికిపోవలసిందే. మొండివాడన్న పేరున్న ఎన్టీఆర్ లాంటి నేతనే, సెక్రటేరియేట్ లో రోడ్డుమీద పడుకునేలా చేసిన ఘనత ఉద్యోగ సంఘాలది. దానితో ఉద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా, మళ్లీ అధికారంలోకి రాదన్న భావన స్థిరపడింది.

దానితో పాలకులెవరైనా ఉద్యోగులను ఇంటి అల్లుళ్లలెక్క చూసుకునేవారు. ఒకసారి చేదు అనుభవం చవిచూసిన చంద్రబాబు.. ఆ అనుభవంతో విభజిత రాష్ట్రంలో వారికి ఎలాంటి కష్టం కలగకుండా చూసుకున్నారు. సచివాలయ ఉద్యోగులను వారానికి ఐదురోజుల పనిచేస్తే చాలన్నారు. వారికోసం హైదరాబాద్ నుంచి అమరావతికి ట్రైన్ లు కూడా వేయించారు. అడిగిన వెంటనే ఉద్యోగసంఘ నేతలకు అపాయింట్మెంట్లు ఇచ్చారు.

అయితే ఆ గౌరవం వారికి ఏమాత్రం సరిపోలేదు. ఎన్నికలకు ముందు.. మీకు' నేనున్నా, నేను విన్నానంటూ జగన్ చేసిన దీర్ఘ ప్రసంగం, వారిని ఆనందపరవశులను చేసింది. దానితో ఉద్యోగులు రెండుచేతులతో ఓట్లేసి జగనన్నను గెలిపించారు. ఆ మాట ఓ ఉద్యోగనేత వేదనాపూరిత స్వరంతో వెల్లడించారు.

మరి ఉద్యోగులు ఏమైనా సాధించారా అంటే శూన్యం. ఉద్యోగ నేతలను జగనన్న దేకిందే లేదు. కానీ ఈ ఐదేళ్లలో జగనన్న ఉద్యోగుల దూల తీర్చేశారన్న కితాబు.. ఎగబడి గెలిపించినందుకు తగిన శాస్తి జరిగిందని, మేధావులు విరిచేస్తున్న సౌండ్లు మాత్రం జనక్షేత్రంలో వినిపిస్తున్నాయి. చివరాఖరకు దశాబ్దాల నుంచి పోరాడి సాధించుకున్న క్రేజు స్థానంలో ఉద్యోగ నేతలు కామెడీపీసులుగా మారిన విషాదం!

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి చూసి మిగతా ప్రపంచం అంతా విస్తుపోతోంది. మొన్నటి దాకా వాడు మగాడ్రా...బుజ్జీ అన్నోళ్లే , ఇప్పుడు వాళ్ల అవస్థలు చూసి నవ్వుకుంటున్నారు. కొంతమందేమో .. సర్కార్ నౌకరి చూసుకొని రెచ్చిపోయారుగా మీకు ఇలాగే జరగాలంటూ అసూయతో ఆనందపడుతున్నారు. మరికొంతమంది మాత్రం.. అయ్యో పాపం ప్రభుత్వం ఉద్యోగులకు ఈ పరిస్థితి ఏంటి?...ఇలా ఇంతకుమెందెప్పుడూ మిమ్మల్నిల్లా చూడలేదే అని జాలి చూపుతున్నారు.

మొత్తంగా చూస్తే గతమెంతో వైభవంగా సాగిన ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి.. నేడు ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేనంతగా విషాదంగా దిగజారిపోయింది. గవర్నమెంట్ ఉద్యోగుల జీతాల ఆలస్యం, సిపిఎస్,జిపిఎఫ్ ఇలా సమస్యల వలయంలో చిక్కుకొని సతమతమవుతున్న సంగతి సామాన్యులకు కూడా తెలిసిపోయింది. దీంతో ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగుల ఇక్కట్ల గురించి మెయిన్ స్ట్రీమ్ మీడియా సింపతీ స్టోరీలు రాస్తుంటే.. మరోవైపు సోషల్ మీడియాలో మాత్రం లెక్కలేనన్ని జోక్స్, మీమ్స్,న్యూస్ తో వీళ్ల ఫుల్ కామెడీ ఐటెమ్స్ గా మారిన పరిస్థితి కనిపిస్తోంది.

సుమారు రెండేళ్లుగా సోషల్ మీడియాలో ఫన్ క్రియేషన్ కు తామే ముడిసరుకుగా మారతామని, ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడూ ఊహించి ఉండరు.ఇలా ఈ రకంగా ప్రభుత్వ ఉద్యోగుల క్రేజ్ ని దారుణంగా దెబ్బతీసిన ప్రభుత్వంగా, జగన్ సర్కార్ హిస్టరీలో ఒక స్పెషాలిటీని సొంతం చేసుకుంది.

అసలు ఏపిలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకీ పరిస్థితి వచ్చింది?...అందుకు కారణాలు ఏమిటి?...ఇందుకు బాధ్యులు ఎవరు?...కారణాలేమైనా కోల్పోయిన తమ పునర్వైభవాన్ని గవర్నమెంట్ ఉద్యోగులు తిరిగి పొందగలుగుతారా?...అలా జరగడం సాధ్యమేనా?...అంటే ఈ ప్రశ్నల అన్నింటికీ సమాధానం వైసీపీ ప్రభుత్వమేనని ఉద్యోగ సంఘాలన్నీ ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల రాష్ట్ర ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి కనిపిస్తోంది. ఆ ఫ్రస్టేషన్ ని కొంతకాలంగా తప్పదన్నట్లుగా ఎలాగోలా ఓర్చుకున్న ఉద్యోగులు ఇక మావల్ల కాదంటూ బరస్టయిపోతున్నారు. ఉత్తరాంధ్ర,కోస్తా, రాయలసీమ అని తేడా లేకుండా అన్ని చోట్లా ఉద్యోగులు తమ అసహనాన్ని పలు రూపాల్లో ప్రదర్శిస్తున్నారు.



ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) నేరుగా ఏపీ ప్రభుత్వం పైనే గవర్నర్ కు ఫిర్యాదు చేయడంతో సమస్య తీవ్రతను ప్రపంచం మొత్తానికి ఎలుగెత్తి చాటినట్లయింది. గవర్నర్ హఫీజ్ ని కలిసి తమ జీతాల విషయంలో ఒక కొత్త చట్టం చేయాలని కోరుతూ, ఆయనకు ఏపీజీఈఏ వినతిపత్రం అందించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది.

గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ విధంగా ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వంపైన ఫిర్యాదు చేసే పరిస్థితి రావడం వింతగా మారింది. ఎన్నికలు సమీపించిన తరుణం కావడంతో ఈ విషయం రాజకీయంగానూ దుమారం రేపుతోంది. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగుల ఈ చర్య ఏపీ ప్రభుత్వానికి షాక్ ఇచ్చింది.

ఈ పరిణామాన్ని అసలు ఊహించని వైసీపీ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం తీరుపై నారాజ్ అయింది. ఏపీజీఈఏ గవర్నర్ని కలిసి ఫిర్యాదు చేయడం, ఆ వెంటనే మీడియాతో మాట్లాడటంపై మండిపడిన జగన్ సర్కార్ , ఆ సంస్థ గుర్తింపుని రద్దు చేసే చర్యలను చేపట్టింది. ఆ క్రమంలో మీపై ఎందుకు చర్యలు తీసుకోరాదంటూ ఏపీజీఈఏని సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేయడం కూడా జరిగింది.



ఉద్యోగ సంఘాల నేతల ఫిర్యాదుపై ఏపీ ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ స్పందిస్తూ.. అసలు ఏ రాష్ట్రంలో ఒకటో తారీఖునే జీతాలు ఇస్తున్నారో చెప్పండి?...అని ఎదురుదాడికి దిగారు. గత ప్రభుత్వం ఏమైనా ఫస్ట్ తారీఖునే జీతం ఇచ్చిందా?..పోనీ ఇప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకటో తేదీనే వేతనాలు వస్తున్నాయా..?..ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఎప్పుడూ ఒకటో తేదీనే జీతాలు వచ్చిన దాఖలాలు లేవు అని సూక్తిముక్తావళి వినిపించారు.

అయినా బిల్లుల అప్ లోడింగ్..ప్రాసెసింగ్ చేయటానికి కొంత సమయం పడుతుంది...దాన్ని కూడా తగ్గించే ప్రయత్నంలో ఉన్నాం...ప్రతి విషయాన్ని భూతద్దంలో చూపించాలని చూడడం సరికాదన్నారు. కోవిడ్ సంక్షోభంలో కూడా క్రమం తప్పకుండా జీతాలు ఇచ్చిన విషయం ఒక్కసారి గుర్తు చేసుకోమన్నారు. రావత్ గారు వైసీపీ నేతలు కూడా ఈర్ష్యపడేలా చేసిన ఆ ప్రకటన ఉద్యోగులను హతాశులను చేసింది.

దీంతో అసలే సకాలంలో జీతాలు అందక నానా అవస్థలు పడుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు, రావత్ స్పందనతో మళ్లీ మండిపోయింది. ప్రభుత్వం తమని ఎంత బెదిరించినా తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకూ పోరాడుతూనే ఉంటామని మరోమారు స్పష్టం చేశారు. జగన్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సీపీఎస్ రద్దు, పీఆర్సీ సమస్యల పరిష్కారం విషయంలో అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా మడమ తిప్పేశారని ఒక్క వైసీపీ అనుకూల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తప్ప, మిగతా అన్నీ యూనియన్లు ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయి.

నెలల తరబడి తమ జీపీఎఫ్ బిల్లులు, పెండింగ్‌లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం తమ జీపీఎఫ్‌కి సంబంధించిన సొమ్మును సైతం దారి మళ్లించిందని, అందుకే ఈ పరిస్థితి నెలకొందని వివిధ ఉద్యోగ సంఘాల నేతలు ఆరోపిస్తుండటం గమనార్హం.

ప్రభుత్వ ఉద్యోగుల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తి ఆయా ఎంప్లాయిస్ యూనియన్ నేతల మీద ఒత్తిడిని పెంచుతోంది. ఉద్యోగుల ప్రశ్నలవర్షం ధాటిని తట్టుకోలేకపోతున్న యూనియన్ల నాయకులు, ప్రభుత్వం పై తమ విమర్శల దాడిని మరింత తీవ్రం చేశారు. వీరిలో గతంలో పీఆర్సీ సహా వివిధ ఒప్పందాల విష యంలో, జగన్ సర్కార్ వైఖరిని సమర్థించిన నాయకులు కూడా ఉండటం ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది.

ఏపీ ఎన్జీవో, అమరావతి జేఏసీ వంటివి కూడా వైసీపీ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ప్రకటనలు చేస్తుండటమే ఇందుకు నిదర్శనం.

ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళన గురించి ఉపాధ్యాయ సంఘం నేత, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు విశ్లేషిస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల విషయంలో ఏపీ ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా ఉందనే అభిప్రాయం కలుగుతోందని అభిప్రాయపడ్డారు. అందుకు వైసీపీ ప్రభుత్వ తీరు అనుసరిస్తున్న విధానాలే ప్రధాన కారణంగా ఆయన విశ్లేషించారు. ఉద్యోగుల జీపీఎఫ్ బిల్లులు, డీఏ చెల్లింపు వంటి విషయంలో జరుగుతున్న తీవ్ర జాప్యం వారిని ఇక్కట్లపాలు చేస్తోందన్నారు.

ఒకవైపు సామాజిక పెన్షన్లు ప్రతి నెలా ఒకటో తేదీన అందించడం ద్వారా మంచి పేరు తెచ్చుకున్న జగన్ సర్కార్.. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల విషయంలో ఎందుకు ఇంత ఆలస్యం చేస్తుందనే అభిప్రాయం కలగడంలో వింతేముందన్నారు. సీపీఎస్ తో సహా అనేక విషయాల్లో ఉద్యోగులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మరి ప్రభుత్వం తన తీరు మార్చుకోకుండా, ఉద్యోగ సంఘాలను తప్పుబట్టడం వల్ల నష్టమే గానీ ఏ మాత్రం ప్రయోజనం ఉండదని తేల్చేశారు.

ఒకప్పుడు పాలకులను గడగడలాడించిన ఉద్యోగనేతలు, ఇప్పుడు జగనన్నను చూసి గడగడ వణికిపోవడమే ఉద్యోగ సంఘాల ఇమేజీని డామేజీ చేశాయి. పోరాటాలు చేసినా ఫలితం లేకపోవడంతో ఇచ్చిందే పదివేలనుకుని భయంతో బతుకుతున్న ఉద్యోగుల విషాదం ప్రజలను విస్మయపరుస్తోంది.

ఇదంతా ఒక ఎత్తయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి గురించి ఏకంగా పార్లమెంట్ లో ప్రస్తావన రావడం జగన్ సర్కార్ ప్రతిష్టను మరింత దెబ్బతీసింది. ఫిబ్రవరి 4న లోక్ సభలో శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా సరిగ్గా చెల్లించట్లేదని అన్నారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి పనుల కోసం రూపాయి కూడా వినియోగించడంలేదని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం ఆర్థిక క్రమశిక్షణను పాటించడం లేదని,ఎఫ్ఆర్‌బీఎం పరిధిని మించి అప్పులు తీసుకుంటోందని దుయ్యబట్టారు.

ఇక లోక్‌సభ సమావేశాలున్న ప్రతి సందర్భంలోనూ.. వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు, ఉద్యోగులకు సక్రమంగా జీతాలివ్వలేని జగన్ ప్రభుత్వ వైఫల్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు.

ఉద్యోగులు దాచుకున్న డబ్బులను కూడా వాడుకున్న జగన్ ప్రభుత్వం పై చర్యలు తీసుకోవాలని రాజు డిమాండ్ చేయడం, అప్పట్లో ప్రభుత్వానికి తలకొట్టేసేలా చేసింది.

ఇదండీ ఎపిలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రస్తుత పరిస్థితి. ఇక ఇప్పుడు ఎన్నికల ఘంటారావానికి సమయం ఆసన్నమయింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. మరి ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు ఏమి చేస్తారు? ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపు తమకు ఏవైతే హామీలిచ్చారో అవి ఇప్పటికిప్పుడు తేల్చేయాల్సిందే అని పట్టుబడతారా?

లేక ఇంక చేసేదేముందిలే.. మళ్లీ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత అప్పుడు చూసుకుందాం అని చతికలబడతారా?... ఒకవేళ జగన్ ప్రభుత్వం ఏవైనా కంటితుడుపు చర్యలు చేపడితే వాటితో సర్దుకుంటారా? చూడాలి. ఏదేమైనా ఏమి చేసినా పాపం ఉద్యోగుల ఇజ్జత్ తీసిన గవర్నమెంట్‌గా, జగన్ చరిత్రలో నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.




# యువగళం-నవశకం

అధైర్యాన్ని పొందడం ధీరుల లక్షణం కాదు. హృదయ దౌర్భల్యం మన శక్తి సామర్థ్యాలను సన్నగిల్లేలా చేస్తుంది. కాబట్టి దాన్ని వదిలేయాలి .. ఇదే శ్రీకృష్ణ పరమాత్ముని గీతాబోధ. అవహేళనలను ఆత్మ విశ్వాసం గా, దుర్భాషణలను ఆశీస్సులుగా, ఇబ్బందులను ఇష్టాలుగా మలచుకోవడం, కష్టాలను సంకల్ప బలంతో అధిగమించడం ధీరుల లక్షణం. అమెరికాలోని ప్రపంచ ప్రఖ్యాత స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో ఉన్నత విద్య అభ్యసించి, అక్కడే చేస్తున్న సౌకర్యవంతమైన ఉద్యోగాన్ని వదలి రాజకీయ రంగంలోకి ప్రవేశించిన ఒక ఆగర్భ శ్రీమంతుడైన, కష్టమంటే ఏమిటో తెలియని యువకుడు రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచక పాలనలో దగా పడుతున్న ప్రజల కష్టాలను తెలుసుకుని వారికి భరోసా కలిపించాలనే లక్ష్యంతో "యువ గళం" పాదయాత్ర మొదలు పెట్టినపుడు అధికార పక్షం నుండి ఎదురుక్కున్న హేళనలు అంతా ఇంతా కాదు. స్వపక్షంలో కూడా అనేక మందిలో ప్రశ్నలు, సందేహాలు!

కానీ వాటన్నిటిని పటాపంచలు చేస్తూ, అవరోధాలను అధిగమిస్తూ, ప్రభుత్వ దాష్టికాలను ధీటుగా ఎదురుక్కుంటూ ఈ ఏడాది జనవరి 27 వ తేదీన కుప్పం శ్రీ వరదరాజ స్వామి ఆశీస్సులతో ప్రారంభమైన ఒక ధీరుని యువ గళం పాదయాత్ర 226 రోజుల పాటు కొనసాగి డిసెంబర్ 18 వ తేదీన 3,132 కి.మీ చేరుకొని విశాఖపట్నం, అగనంపూడి వద్ద శివాజీ నగర్ లో, గతంలో చంద్రబాబు నాయుడు వస్తున్నా మీకోసం" పాదయాత్ర ముగిసిన ప్రదేశంలో పూర్తి అయ్యింది.

రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాలలోని 97 అసెంబ్లీ నియోజక వర్గాలు, 232 మండలాలు .. మునిసిపాలిటీలు, 2094 గ్రామాల షుమారు కోటిన్నర మంది ప్రజల మంచి చెడులు తెలుసుకుంటూ, వారి ఇబ్బందులకు పరిష్కారం చూపుతూ, అరాచక పాలనలో సమిధలుగా మారిన ప్రజానీకానికి భవిష్యత్ భరోసా కల్పించగలిగారు లోకేష్. పాదయాత్ర చేపట్టిన ప్రతి వంద కి.మీ మజిలీలో తెలుగుదేశం పార్టీ తరపున తానిచ్చిన ఒక హామీని పొందుపరచిన ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరించి హామీలు నీటి మూటలు కావని, ఇచ్చిన హామీలకు పార్టీ కట్టుబడి ఉంటుందన్న నమ్మకం ప్రజలకు కల్పించడంలో కృతకృత్యులయ్యారు లోకేష్.

## ధీ అంటే ధీ అన్న యువనేత

లోకేష్ పాదయాత్రపై జగన్మోహన రెడ్డి నాయకత్వంలో వై కా పా నాయకులు పైకి అవహేళనగా మాట్లాడినా, పాదయాత్ర సవ్యంగా జరుగకుండా చేయడానికి చేయని ప్రయత్నం లేదు, అవలంభించని అడ్డదారులు లేవు, కల్పించని అవాంతరాలు లేవు. ఒక్క అడుగు వేయలేడన్నారు, ఒక్క రోజు నడవలేడని ఎగతాళి చేశారు. పాదయాత్ర ప్రారంభ కావడానికి ముందే జీవో నెం,1 తెచ్చి పాదయాత్రను నియంత్రించాలని చూసింది ప్రభుత్వం. పాదయాత్ర ప్రారంభంలో లోకేష్ వాహనం, మైక్, సౌండ్ బాక్స్ ఆఖరుకు ప్రసంగించ డానికి ఎక్కిన స్టూల్‌ను సైతం పోలీసులు సీజ్ చేశారు. పాదయాత్ర సమయంలో విద్యుత్ సరఫరా ఆపేసారు.

రాయలసీమలో కుప్పంలో యువగళం ప్రారంభం అయినప్పటి నుండి తంబళ్లపల్లి వరకు పోలీసులచే 25 కేసులు నమోదు చేయించింది జగన్ ప్రభుత్వం. అయితే ఒక్క విషయం మరచారు భీరువు మాత్రమే అణచివేతకు లొంగుతాడని, ధీరుడెప్పుడు పట్టుదలతో, ఆత్మస్థైర్యంతో అవరోధాలను అధిగమించి ముళ్లబాటను కూడా పూల బాటగా మలచుకోగలడని. ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా, ఎన్ని అవరోధాలు కలిగించినా మొక్కవోని దీక్షతో ముందుకు సాగింది లోకేష్ యువగళం. పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ గమనించి ఉలిక్కిపడిన వైసిపి నాయకులు ప్రశాంతంగా సాగుతున్న పాదయాత్రపై రాక్షసంగా



దాడులకు తెగబడ్డారు. అయితే " అనుమతిస్తే పాదయాత్ర .. లేదంటే దండయాత్ర" అంటూ లోకేష్ చేసిన సింహ గర్జన జగన్ ప్రభుత్వ అరాచక, క్రూర పాలనను ధిక్కరించడమే కాకుండా, తెలుగుదేశం శ్రేణులలో, ప్రజాస్వామ్య వాదులలో ఆత్మస్థయిర్యాన్ని నింపింది.

కాలం చెల్లిన వలసవాద చట్టాలను అమలు చేస్తూ, అమానుష చర్యలతో రాష్ట్రాన్ని పోలీసు రాజ్యంగా మార్చిన జగన్మోహన రెడ్డి అప్రజాస్వామిక విధానాలను ధీటుగా, ధైర్యంగా ఎదుర్కొగలిగిన యువ సంకల్పాన్ని లోకేష్ లో గమనించారు దగాపడ్డ ప్రజలు. అంతే యువ గళం ప్రారంభించిన 45 రోజుల తర్వాత ఇది పీడిత ప్రజలకు భరోసా ఇచ్చే జనగళం గా మారింది. ప్రతి అడుగు జన హృదయాలను స్పృశించింది, ప్రతి మాట ప్రజల గుండె చప్పుడయింది, జన ప్రభంజనం వెల్లువెత్తింది.

48 డిగ్రీల మండుటెండలో 124 రోజుల పాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ రాయలసీమలో పాదయాత్ర చేసిన లోకేష్ తనపై ఎంతో అభిమానం చూపిన రాయలసీమ ప్రజల కష్టాలు తీర్చడానికి, ప్రాంతం వెనుకబాటు తనాన్ని రూపుమాపడానికి కడపలో మేధావులు, ప్రజల సమక్షంలో "మిషన్ రాయలసీమ" ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తరువాత హామీ ఇచ్చిన విధంగా "మిషన్ రాయలసీమ" ద్వారా రాయలసీమను అభివృద్ధి చేస్తామని విస్పష్టమైన ప్రకటన చేశారు. యువనేత వజ్ర సంకల్పానికి ప్రజలు అండగా నిలిచారు. ధీరుడి పోరాటం ముందు ప్రభుత్వం తలవంచింది, 'యువగళం ప్రజాగళం' అయ్యింది.

## సెల్ఫీ ఛాలెంజ్‌తో గుట్టురట్టు

వినూత్న పంథాలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధిని, జగన్ పాలనలో జరుగుతున్న విధ్వంసాన్ని సెల్ఫీలు తాసి మరీ జగన్మోహన



రెడ్డికి, ప్రభుత్వానికి లోకేష్ ఛాలెంజ్ విసిరిన తీరు అద్భుతం. చర్చకు తావు లేకుండా ఫోటోల ద్వారా వాస్తవ స్థితిని ప్రజలకు తెలియ చేస్తూ చేసిన సెల్ఫీ ఛాలెంజ్ లకు బదులు ఇవ్వలేని పరిస్థితిలోకి వైసిపి వారిని నెట్టగలిగారు.

## నాయకత్వ సంక్షోభంలో అన్నీ తానై ..

తనను కలిసేందుకు వస్తున్న అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుంటూ, వారి సమస్యలను అవగాహన చేసుకుంటూ, సమస్యల పరిష్కారానికి భరోసా ఇస్తూ వారిలో ఆత్మస్థైర్యం నింపే ప్రయత్నం చేశారు లోకేష్. ఆంధ్రప్రదేశ్ జనజీవనం ఇంతగా సంక్షుభితం కావడానికి జగన్ అసమర్థ, అరాచక పరిపాలనే కారణమని అర్థవం తంగా ప్రజలకు వివరించడంలో, ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మలచడంలో సఫలీకృతులయ్యారు. అదే సమయంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం విజయం సాధించడం వైసిపి కి అశనిపాతంగా మారింది. ఒక పక్క యువగళం, మరో పక్క చంద్రబాబు భవిష్యత్ భరోసా బస్సు యాత్ర, ఇంకో పక్క పవన్ కళ్యాణ్ వారాహి యాత్రల ముప్పేట దాడిలో ఉక్కిరిబిక్కిరైన జగన్ ఒక పెద్ద కుట్రకు తెరలేపారు.

ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజా క్షేత్రంలోకి వెళ్లకుండా చేయడం కోసం సెప్టెంబర్ 9వ తేదీన నిరాధారమైన స్కిల్ డెవలప్మెంట్ స్కాం ఆరోపణలతో నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయించి తెలుగుదేశం పార్టీలో కనీవినీ ఎరుగని అతిపెద్ద నాయకత్వ సంక్షోభాన్ని సృష్టించారు. అటువంటి క్లిష్ట తరుణంలో న్యాయపోరాటం ద్వారా తన నేతకు అండగా నిలవడానికి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడానికి అప్పటికే 208 రోజులుగా చేస్తున్న 2818.4 కిమీ యువ గళం పాదయాత్రకు విరామం ప్రకటించి కార్యక్షేత్రం లోకి దూకారు లోకేష్.

ఆధారాలు లేకుండా, అక్రమంగా జాతీయ స్థాయి కలిగిన చంద్ర బాబు లాంటి నాయకుని అక్రమ కేసులతో అరెస్టు చేసిన విధానాన్ని, రాజ్యాంగ హక్కుల హననాన్ని, ప్రభుత్వ టెర్రరిజాన్ని జాతీయ మీడియాకు వివరించిన తీరుతో, అర్నాబ్ గోస్వామి రాజ్దీప్ సర్దేశాయ్ వంటి ప్రముఖ జర్నలిస్టుల ప్రశ్నలకు నిజాయతీగా, నిక్కచ్చిగా, ఆధార సహితంగా ఇచ్చిన సమాధానాలతో జరిగిన అన్యాయాన్ని జాతీయంగా, అంతర్జాతీయంగా ప్రచారం చేయడంలో నిస్సందేహంగా లోకేష్ కృతకృత్యులయ్యారు. ఢిల్లీలో కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షాతో సహా వివిధ పార్టీల నాయకులను కలసి జరుగుతున్న అన్యా యాన్ని వివరించి చంద్రబాబుకు అనుకూలంగా వారి మద్దతు సాధించారు. పార్టీ ఎంపీలతో భారత రాష్ట్రపతి గౌరవ శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని సైతం కలసి చంద్రబాబు అక్రమ అరెస్టుపై వివరించారు.

## యువగళం-నవశకం

చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో 79 రోజుల సుదీర్ఘ విరామానం తరం పునఃప్రారంభమైన యువగళం తూర్పు గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలలో జనసేనతో కలసి జనసునామీ సృష్టించింది. ప్రజాస్వామ్యంపై అవినీతిపరుని దాడిని, వ్యవస్థలను ధ్వంసం చేసిన విధానాన్ని, ఉపాధిలేక యువత నైరాశ్యాన్ని పాదయాత్రలో కళ్లారా చూసిన నారా లోకేష్ పోలిపల్లిలో అశేష ప్రజానీకం మధ్య జరిగిన బహిరంగ సభలో విస్పష్టంగా వాటి పరిష్కారం కోసం టీడీపి,జనసేన అవలంభించే విధానాలు ప్రకటించి భవిష్యత్తుపై ఆశలు కోల్పోయిన దగా పడిన ప్రజలకు వెన్నుతట్టి స్థైర్యం ఇచ్చారు. ప్రతి జిల్లాలో వివిధ వర్గాలు పడుతున్న కష్టాలను సోదాహరణంగా వివరిస్తూ లోకేష్ చేసిన ప్రసంగం ఒక విధంగా జగన్ పాలనపై ఛార్జ్ షీట్ ఇచ్చినట్లు ఉంది.

పేదలను ఆదుకోవడంలో ఎన్టీఆర్ గారే నాకు స్ఫూర్తి. బడుగు వర్గాలకు అన్నివిధాలా అండగా నిలిచి, వారి ఎదుగుదలకు ప్రాణం పోసిన మహానాయకుని అడుగుజాడల్లో నడుస్తానన్న లోకేష్ మాటలు ప్రజల హృదయాలను తాకాయి. పార్టీ సంక్షోభ సమయంలో అన్ని తానై నిలచి బలమైన నాయకత్వం ఇవ్వగల భవిష్యత్ నేతగా పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.

ఒక హైటెక్ యువకుని స్థాయి నుండి యువగళం పాదయాత్రలో ప్రత్యక్షంగా ప్రజల కష్టనష్టాలు తెలుసుకున్న నారా లోకేష్ ఒక పరిపూర్ణ రాజకీయ నాయకునిగా, ప్రజలకు అండగా నిలచే సేవకునిగా, సంక్షోభంలో పార్టీని నడిపించే నేతగా పరివర్తన చెందిన తీరు, ఒదిగిన విధానం భవిష్యత్ రాజకీయ చిత్రపటంపై లోకేష్ ప్రభావాన్ని ఆవిష్కరిస్తోంది.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
7
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



2024 ఎన్నికల స్పెషల్

# బడుగుల వంచనలో మహా ఘనుడు జగన్!

బడుగుల నయవంచకుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి...ఎన్నికలు సమీపించడంతో నా పేదలు, నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనా రిటీలు అంటూ కీర్తిస్తూ విన్యాసాలు చేస్తున్నారు. దళిత జనోద్ధారణకు జీవితాంతం కృషి చేసిన జాతిపిత మహాత్మాగాంధీ కూడా ఇంతలా మొసలి కన్నీరు కార్చలేదు. మహాత్మాగాంధీ వారి అభ్యున్నతికి చిత్తశు ద్ధితో పనిచేశారు తప్ప జగన రెడ్డిలా సొల్లు మాటలు చెప్పి వారిని మోసం చేయలేదు.

బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను అటకెక్కిం చారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలు రద్దుచేశారో ఇప్పటికీ కళ్లకు కనబడుతూనే ఉంది..జగన్‌రెడ్డి అబద్దాల దుకాణం రోజురోజుకూ కళకళలాడిపోతుంది. సంక్షేమం మాటున గుట్టుగా ప్రజాధనం దోపిడీకి లాకులెత్తింది ప్రభుత్వం. బడుగులకు చూడబోతే వెండిగిన్నె ముందు పెట్టి తాగబోతే వెలితి గిన్నెగా మార్చారు. బడుగు బలహీన వర్గాల ఓట్లు కావాలి కనుక జగన్మోహనరెడ్డి..నా అనే పాట అందుకున్నారు. తన పల్లకి మోసే బోయీలుగానే ఆ వర్గాలు ఉండిపోవాలని ఆయన కోరిక. అందుకే బడుగు బలహీన వర్గాల వారిని అధికార కేంద్రాల దరిదాపుల్లోకి కూడా వారిని రానివ్వరు.

రాజకీయంగా, ప్రభుత్వ పరంగా తన తరఫున వ్యవహారా లను చక్కదిద్దుతున్న వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎంత మంది ఉన్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పగలరా? ప్రభు త్వంలో కీలక పాత్ర పోషిస్తున్న ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, జవహర్‌రెడ్డి ఎవరు? అట్లాగే పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, విజయసాయిరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఎవరు? తనకు నెల నెలా వివిధ రూపాల్లో వసూళ్లు చేసి పెడుతున్న గనుల శాఖ డ్కెరెక్టర్ వెంకటరెడ్డి, మద్యం సరఫరా చేసే సంస్థ ఎండీ వాసుదేవరెడ్డి ఎవరు? కీలకంగా వ్యవహరిస్తున్న రెడ్డి వారి స్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎందుకు లేరో జగన్ రెడ్డి సమాధానం చెప్పగలరా?

జగన్ కీర్తిస్తున్న ఆయా వర్గాల్లో సమర్థులు లేరా? లేక ఆయా వర్గాల వారిపై జగన్ కి నమ్మకం లేకనా? ఊరి వెలుపల దళితవాడలను ఏర్పాటు చేసినట్టుగా తాడేపల్లి ప్యాలెస్‌కు దళిత వర్గాలను ఆమడ దూరంలో ఎందుకు ఉంచారు? ఆయా వర్గాలను మభ్యపెట్టేందుకు విధిలేని పరిస్థితులలో కొన్ని పదవులు విదిల్చి వారిని అధికార కేంద్రాల దరిదాపుల్లోకి కూడా రానివ్వంది నిజం కాదా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు నిజంగా నీ వాళ్లయితే ఆ వర్గాలతో ఎందుకు బంధుత్వం పెట్టుకోలేదు? ఐదేళ్లలో పేదలకు, అక్క చెల్లెమ్మలకు రూ.2,75 లక్షల కోట్లు పంచిపెట్టానని జగన్ రెడ్డి గొప్పలు చెప్పుకొంటున్నారు. మరి ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి రూ 2.75 లక్షల కోట్లు పంచడం గొప్పనా?

ఈ ఐదేళ్లలో జగన్ జేబు నుంచి ఒక్కరికైనా పది రూపాయలు సహాయం చేశానని చెప్పగలరా? ఈ ఐదేళ్లలో జగన్ రెడ్డి కంపె నీల లాభాలు పెరిగినట్టుగా పేదల ఆదాయం ఎందుకు పెరగ లేదు? ఎన్ని సార్లు బటన్లు నొక్కినా ఒక్క పేదవాడ్కెనా పేదరికం నుంచి బయటకు వచ్చి పన్ను కట్టే స్థాయికి ఎదిగాడా? ఒక పక్కన బడుగులను మోసం చేస్తూ మరో పక్క నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ వారికే టోకరా వేస్తున్నారంటే జగన్ ఎంత గుండెలు తీసిన బంటో బడుగులు అర్థం చేసుకోవాలి.

ఐదేళ్లుగా వివిధ పన్నులు, పప్పులు, నూనెలు, కోడిగుడ్లు, పాలు, చికెన్, నిత్యావసర ధరలు సామాన్య జనానికి అంద నంతగా పెరిగిపోతే సంక్షేమ మంత్రాన్ని జపిస్తూ పేదల ప్రతినిధిగా చెప్పుకుంటున్న జగన్ ఒక్కసారైనా ధరలపై సమీక్షించి తగ్గించే ప్రయత్నం చేశారా? ఐదేళ్లలో ప్రజలపై పన్నులు, చార్జీల రూపంలో రూ.లక్షా పది వేల కోట్ల భారం మోపి పేదల ప్రభుత్వం అని



చెప్పుకోవడానికి సిగ్గు అనిపించడం లేదా? తానూ పేదల ప్రతినిధిగా చెప్పుకుంటున్న జగన్‌రెడ్డికి ఊరికి రెండు విలాసవంతమైన రాజ ప్రాసాదాలు ఊరూరా అవసరమా?

విశాఖపట్నంలో తన నివాసం కోసం ఐదు వందల కోట్లు ఖర్చు చేసి మరో విలాస వంతమైన భవనం నిర్మించుకోవడంలో ఔచిత్యం ఏమిటి? పేదలు మాత్రం సెంటు స్థలంలోనే ఇల్లు కట్టుకుని రాజప్రసాదంగా భావించాలని కోరుకోవడం వంచన కాదా? మీ పిల్లలు విదేశాల్లో చదువుకోవాలి కానీ, పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని కోరుకోవడం పేదల ప్రతినిధి చేసే పనేనా? పేదల ప్రతినిధిగా మీ పిల్లల వలె పేదల పిల్లలను కూడా ప్యారిస్, లండన్‌లో ఎందుకు చదివించరు?

ఆరు లక్షల పెన్షన్లు రద్దు చేయడం, ప్రతినెలా పేదలకు ఇస్తున్న రెండు కిలోల కందిపప్పును కిలోకి కుదించడం, కిలో రూ.40కే ఇస్తున్న కంది పప్పును రూ.67కి పెంచడం, పండగ సమయాల్లో ఇచ్చిన సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ కానుకలు రద్దు చేయడం పేదలపై ఉన్న ప్రేమతోయేనా? అన్న క్యాంటీన్లు రద్దు చేయడం ఫ్యాక్షన్ మనస్తత్వానికి పరాకాష్ట కాదా? వారి పొట్ట గొట్టడం పేదల పక్షపాతమా? ప్రతిభ ఉన్న ఎస్సీ,ఎస్టీ విద్యార్థులను గత ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించే బెస్ట్ ఎవైలబుల్ స్కూల్ పథకం కింద 2014 –19 మధ్య 1,40 లక్షల మందికి పైగా లబ్ధి పొందితే జగన్ అధికారంలోకి వచ్చాక కేవలం 9–10 తరగతులకే పరిమితం చేయడం పేదల పక్షపాతమా?

గత ప్రభుత్వం విదేశీ విద్య పేరుతో విన్నూత్న పథకాన్ని అమలు చేసింది. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్న కారణంతో ఎస్సీ, ఎస్టీల పేద విద్యార్థు లకు విదేశాల్లో ఉన్నత విద్యకు గత ప్రభుత్వం చేసిన ఆర్థికసాయం రద్దు చేయడం పేదల పక్ష పాతమా? సంక్షేమ రాజ్య భావనకు గండికొట్టి ఫ్యాక్షనిస్టు కసాయితనానికి పదును పెట్టి జగన్ సాగిస్తున్న దుష్పరిపాలన బడుగుల జీవితాలను అంధకారం చేసింది నిజం కాదా?

బడుగులను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం తప్ప కనీసం మనుషులుగా గుర్తించని జగన్ పేదల ప్రతినిధిగా చెప్పుకోవడం సిగ్గు చేటు కాదా?జగన్ నిజ స్వరూపాన్ని బడుగులు గుర్తించాలి. సంక్షేమ పథకాలతోనే రాష్ట్రం రామరాజ్యంగా వర్థిల్లుతుంటే, జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ఇస్తున్న ఉచితాలతోనే పేదల బతుకు తెల్లవారితే రాష్ట్రంలో ఏర్పడ్డ దుర్భిక్ష పరిస్థితులకు రాయలసీమ నుంచి గ్రామాలకు గ్రామాలు ఎందుకు వలస బాట పట్టాయో జగన్ సమాధానం చెప్పాలి.

తాము మాత్రమే ప్రజాహితమని ప్రచారం చేసుకుంటున్న జగన్‌రెడ్డి మద్యం ధరలు భారీగా పెంచి పేదల జేబు కొట్టి ఆదాయం పోగేసుకోవడం ప్రజాహితమా? ప్రజా హతమా? ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వేదిక పైనే విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన జగన్ తొమ్మిది సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి పేదలపై రూ.60 వేల కోట్లకు పైగా భారం వేసి డబ్బు గుంజడం ఏ విధమైన ప్రజాహితమో చెప్పాలి. ఎప్పుడ్కెతే ప్రజలు జగన్ మోసాలు, అబద్ధాలు గుర్తించకుండా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టారో అప్పుడే ప్రజలు ఉత్త అమా యకులని, వారిని పదే పదే బురిడీ కొట్టించవచ్చునని జగన్మోహన్‌రెడ్డి నిర్ధారణకు వచ్చారు.

జనం కళ్లలోకి సూటిగా చూస్తూ అలవోకగా అబద్ధాలు చెప్పగలిగే నాయకుడు ఎవరంటే జగన్మోహన్‌రెడ్డి అని చెప్పాలి. ప్రజల నెత్తి మీద కూర్చొని మీ సేవకుడిని అని గొప్పలు చెప్పి నమ్మించగలిగిన, ప్రజల ఇల్లు గుల్ల చేస్తూ పేదల ప్రతినిధిని అని మభ్యపెట్టగలిగిన, చేతితి సంకెళ్లు, నోటికీ తాళం వేసి ప్రజాస్వామ్యం అని నమ్మించగలిగిన, కొంపకు నిప్పు పెట్టి చలి మంట వేసి చలి కాచుకోమని బురిడీ కొట్టించ గలవాడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్‌రెడ్డి మాత్రమే.

అందుకే తన లాంటి వాడికి ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టిన జనాలను ఆయన వెర్రిబాగులోళ్లుగా పరిగణిస్తున్నారు. అందుకే నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలన నిజంగా గొప్పగా ఉంటే, తాను అంత పేదల పక్షపాతి అయితే పొద్దున లేచిన దగ్గర నుంచి ప్రతిపక్షాలు, మీడియా మీద పడి ఏడవడం ఎందుకు? సొంత మీడియాకు వందల కోట్ల ప్రజాధనాన్ని దోచిపెడుతూ ప్రజల దృష్టి మళ్లించేందుకు పేదల ప్రతినిధిగా ప్రచారం చేసుకుంటున్నారు.

రాష్ట్రంలో కొన్ని మీడియా సంస్థలు జగన్ రోత పత్రిక, ఆ రోత చానల్‌కు అనుబంధంగా మారిపోయి కూలి మీడియా జగన్‌కి భజన చేస్తూ వాళ్లు విసిరే ఎంగిలి మెతుకులకు అలవాటుపడి కొన్ని మీడియా వ్యవస్థలు ప్రతిపక్ష తెలుగుదేశంపై విషం కక్కుతున్నారు. దగాపడిన బడుగు బిడ్డలు, దళితులు, మైనారిటీలపై సామాజిక ద్రోహానికి పాల్పడినా సామాజిక న్యాయం చేస్తున్నట్టు చెప్పుకోవడం సిగ్గుచేటు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను అణచివేస్తూ వారిపై దాడులకు పాల్పడుతూ, వారినేదో ఉద్ధరిస్తున్నట్లు ఆయా వర్గాలను మోసగించాలని చూస్తున్న జగన్‌రెడ్డికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

- నీరుకొండ ప్రసాద్,
హైదరాబాద్, 9849625610

## మోదీనే మళ్లీ ప్రధానిని చేయడం
# భారతీయుల బాధ్యత


2024లో మోడీని అధికారంలోకి తీసుకు రావడం భారతీ యులమైన మన బాధ్యత. ఎందుకో ప్రతి భారతీయుడు తెలుసు కోవాలి. 1947 నుండి నేటి వరకు భారతీయులమైన మన నుండి చట్టబద్ధంగా దాచిన కొన్ని వాస్తవాలు నెహ్రూ – గాంధీ స్వాతంత్ర్యం సమయంలో బ్రిటిష్ వారితో అధికార మార్పిడి ఒప్పందంపై సంతకం చేశారు, త్వరగా అధికారం పొందాలనే దురాశతో సంతకం చేసిన గోప్యత ఒప్పందం.

షరతు ఏమిటంటే, 1947 నుండి 50 సంవ త్సరాల పాటు భారతదేశం ఈ పత్రాన్ని బహిరంగ పరచకూడదు. భారత రాజ్యాంగం ప్రకారం, భారత పార్లమెంటు, ప్రధాన మంత్రి లేదా రాష్ట్రపతికి కూడా దీనిని సవరించే హక్కు లేదు.

### కొన్ని భయానక వాస్తవాలు..

మన దేశం నుండి 10 బిలియన్ రూపాయల పెన్షన్ 1947 నుండి నేటి వరకు క్వీన్ ఎలిజ బెత్‌కు అందుతున్న విషయం మీకు తెలుసా? ఈ ఒప్పందం ప్రకారం భారత్ ప్రతి సంవత్సరం బ్రిట న్‌కు 30 వేల టన్నుల బీఫ్‌ను సరఫరా చేయాలి.

భారతదేశం జపాన్, చైనా, రష్యా మొదలైన దేశాలలో తన రాయబారిని నియమిస్తుంది... కానీ శ్రీలంక, పాకిస్తాన్, కెనడా, ఆస్ట్రేలియాలో మాత్రమే హైకమిషనర్ (హై కమిషనర్)ని నియ మించవచ్చు, ఈ దేశాలలో రాయబారిని నియ మించలేరు. ఎందుకని.? అన్నింటికంటే, భారత దేశంతో సహా 54 దేశాలను కామన్వెల్త్ దేశాలుగా ఎందుకు పిలుస్తారు మరియు స్వతంత్ర దేశాలు కాదు? బ్రిటీష్ పౌరసత్వ చట్టం 1948 ప్రకారం కామన్వెల్త్ ఒక "సాధారణ ఆస్తి". ప్రతి భారతీ యుడు, ఆస్ట్రేలియన్, కెనడియన్, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధ లేదా సిక్కు వారైనా, ఇప్ప టికీ బ్రిటన్ రాణి ఎలిజబెత్‌కు చట్టబద్ధంగా



బానిసగా ఉన్నారు. ఇప్పుడు అతని స్థానంలో మేము కింగ్ చార్లెస్ III యొక్క బానిసలం. 1997లో, ఆ రహస్య ఒప్పందాన్ని విదేశాంగ ఏజెంట్ సోనియా మైనో అప్పటి ప్రధాని ఇందిరా కుమార్ గుజ్రాల్ ద్వారా 2024 వరకు పొడిగిం చారు, ఇది అధికార వికేంద్రీకరణ ఒప్పందం యొక్క 50 సంవత్సరాల వార్షికోత్సవానికి ముందు బహిరంగంగా కనిపించకుండా నిరోధించబడింది.

ఇప్పుడు 2024లో, ఈ రహస్య ఒప్పందాన్ని 2024లో కూడా బహిర్గతం చేయకూడదనే భయంతో భారత వ్యతిరేక శక్తులు మోడీ జీని వ్యతిరేకిస్తున్నాయి. మన దేశం నుండి ప్రతి సంవత్సరం 10 బిలియన్ రూపాయల పెన్షన్ బ్రిటన్‌కు వెళ్లాలి. మన దేశం నుంచి ఏటా 30 వేల టన్నుల గొడ్డు మాంసం బ్రిటన్‌కు వెళు తుండగా, ఎన్నో రహస్యాలు దాగి ఉన్నాయి.

బలమైన నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి భారతదేశానికి వచ్చినప్పుడల్లా చంపబడ్డాడన డానికి, స్వతంత్ర భారత చరిత్రే సాక్ష్యం. తాష్కెంట్‌లో ఫుడ్ పాయిజనింగ్ ఇచ్చారు. సుభాష్ చంద్రబోస్ మరణంలాగే అతని మరణం కూడా మిస్టరీగా మిగిలిపోయింది.

అదేవిధంగా, మన స్వేచ్ఛ ఒక రహస్యంగా మారింది. దేశం, మతం మరియు భవిష్యత్తు తరాల భద్రత, సంతోషం, శాంతి మరియు శ్రేయస్సు కోసం, అధిక మరియు తక్కువ ప్రాంతీయ వివక్షను తొలగించడం కోసం, 2024 లో మోడీ ప్రభుత్వం ఏర్పడాలని నా ప్రియమైన సనాతన భారతీయులకు ఇది ఒక అభ్యర్థన. అతను భారీ ఆదేశంతో ప్రధానమంత్రిని చేసాడు.. దీనిని నిస్సహాయత లేదా గంట అవసరం అని పిలవండి, వేరే మార్గం లేదు.


లేకుంటే మమతా అఖిలేష్ లాంటి దేశవ్యతి రేక, కాంగ్రె సోళ్లు, వామపక్షాలు, స్వార్థపూరిత అవినీతిపరులు, టెర్రరిస్టు తుక్డే తుక్డే గ్యాంగ్ మద్దతుదారులు భారతదేశాన్ని దోచుకుని నాశనం చేస్తారు. లేదా ఇస్లామిక్ దేశంగా మార్చే స్థాయికి దిగుతారు. అందుకే ఈ ప్రతిపక్ష పార్టీలు కొన్ని రూపా యలకు అమ్ము డుపోయాయి, వార్తా ఛానెల్‌లు ప్రజలను తప్పుదోవ పట్టించ డానికి మరియు మోడీజీ పరువు తీసేందుకు రాత్రింబగళు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

కాబట్టి అప్రమత్తంగా ఉండండి. వారి తర్వాతి తరానికి సురక్షితమైన జీవితాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి భారతీయుడికి ఈ విషయం చెప్పండి. జాగ్రత్తగా ఉండండి, తెలుసుకోండి. మన భారతీయుల కోసం. మోదీని తీసుకొచ్చి దేశాన్ని కాపాడండి. వేరే ఆప్షన్ లేదు.

- సంపత్‌రాజు







## మోడీ నిజంగా
# మనిషేనా?

నమ్మలేకపోతున్నాం. మోడీ అసలు నిజంగా మనిషేనా?
అలుపు సొలుపు లేదా?
ఆకలి దప్పికల్లేవా?
కంటినిండా నిద్ర పోతాడా?
కడుపునిండా కూడు తింటాడా?
మాయల మాంత్రికుడా?
మర యాంత్రికుడా?
నిరంతర శ్రామికుడా?
అనితర సాధకుడా?
ఈ 10 సంవత్సరాల కాలంలో ఒక్కసెలవు తీసుకోడా?
ఎక్కడినుంచి ఇంత శక్తి?
కొలవగలమా నీ దేశభక్తి!

అవినీతి మరక లేదు..బంధుప్రీతి అసలే లేదు..
దేశం నిద్రపోతున్నా..నీ దేహము నిద్ర పోవట్లేదే!
విపక్షం నానామాట లంటున్నా..నీ కర్తవ్యం ఆపవే!
నిస్వార్థంగా,నిజాయితీగా నిరంతరంగా నీలాగా
పనిచేసిన ఒక్క రాజకీయ నాయకుడిని చూడలేదు!
ఏ మాయ చేసావో..ఏ మంత్రమేసావో అసలు

అదే దేశం, అదే సైన్యం, అదే అధికారగణం, అదే జనం
బాంబుదాడులు, మారణహోమాలు, మరణాలు లేవు.
లక్షలకోట్ల స్కాములు, మతఘర్షణలు, మామూళ్లు లేవు
పిచ్చి అశ్లీల సినిమాలు, అసాంఘిక పనులు లేవు..

ఉప్పు, పప్పు, ఉల్లిగడ్డల ధరలు ఆకాశాన్ని అంటలేదు
దేశమంతా స్వచ్ఛ భారతావని వైపుగా, అభివృద్ధి దిశలో
దేశభక్తి సినిమాలతో, దేశభక్తి ఉపన్యాసాలతో
దేశమంతా దేశంపై ప్రేమను పంచారు.పెంచారు..

బుల్లెట్ ప్రూఫ్ ల్లో దాక్కొని ప్రసంగించే మౌన ప్రధానిని చూసిన చోట,
ఎర్రకోట సాక్షిగా, జాతీయ జెండా సాక్షిగా గుండె ధైర్యంతో,
గుండెల నిండుగా దేశభక్తిని నింపుకొని స్వేచ్ఛగా మాట్లాడుతుంటే ఏమని వర్ణించగలం..
నీ పనితో, నీ మాటతో, నీ వ్యక్తిత్వంతో ఈ దేశ గతిని, ప్రగతిని,
ఖ్యాతిని మార్చిన మహానుభావుడా

370 ఆర్టికల్ ఎత్తేసి, అయోధ్యలో రామమందిరం కట్టేసి, కరోనా మహమ్మారి నుంచి కాపాడి, ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చి, రేషన్ బియ్యం ఇచ్చి, దేశవ్యాప్తంగా వందల రెట్ల వేగంతో అభివృద్ధి జరుగుతున్నా..

ఈరోజు జనం కంటినిండా హాయిగా నిద్రపోతున్నా..
దేశం కోసం 18 గంటలూ పని చేసే
నీవు ఓడిపోతే నీకు పోయేదేం లేదు%ూ
అదే జోలె పట్టుకొని నీ పని నీవు చూసుకుంటావు..
కానీ నీలాంటి కర్మయోగిని మళ్ళీ చూడలేం..
అందుకే నిన్ను గెలిపించుకొనే బాధ్యత ప్రతీ భారతీయుడిది.

- పులగం సురేష్











## చరిత్రలో గొప్ప సీఎం
# నువ్వేనయ్యా!

ఒక్క డిఏ ని ఇన్ని ముక్కలు చేసి ఇచ్చిన సీఎం నువ్వే నయ్యా
డి ఏ ఎరియర్స్ ఎప్పటికి (ఇప్పటికి) ఇవ్వని సీఎం నువ్వే నయ్యా
7 డిఏ లు ఆపిన సీఎం నువ్వేనయ్యా..
ఉద్యమం చేస్తే గానీ పిఆర్‌సి ఇవ్వని సీఎం నువ్వేనయ్యా..
ఐఆర్ కంటే తక్కువ ఫిట్‌మెంట్ ఇచ్చిన సీఎం నువ్వేనయ్యా
తగ్గిన ఫిట్‌మెంట్ ను ఎరియర్స్ నుండి తీసుకునే సీఎం నువ్వేనయ్యా..
ఉద్యోగులను గొప్పగా పిఆర్‌సి పేరుతో మోసం చేసిన సీఎం నువ్వేనయ్యా
డాబాలో అద్దెకు ఉన్న ఉద్యోగులను పూరిపాకల్లోకి మార్చిన ఘనత నీదేనయ్యా
పీఎఫ్ డబ్బు తినేసిన సీఎం నువ్వేనయ్యా..
ఏపీజీఎల్ఐ డబ్బు తినేసిన సీఎం నువ్వేనయ్యా..
రిటైర్ అయిన ఉద్యోగికి డబ్బు ఇవ్వలేక ఏజ్ పెంచిన సీఎం నువ్వేనయ్యా..
పిఆర్‌సి తో జీతం పెరుగుతుందనే అపోహను తుడిచేసిన సీఎం నువ్వేనయ్యా
ఉద్యోగులు నిన్ను ఎందుకు దూరంగా ఉంచకూడదో అర్థం చేసుకున్నారు.
నువ్వేంటో చూపించావ్
మరి మేము చూపించాల్సిన సమయం కోసం ఎదురుచూస్తూ..

- అల్లూరి (ఒక రాష్ట్ర పెన్షనర్)







జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 12, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




2024 ఎన్నికల స్పెషల్





## కులదెయ్యం పట్టిన దరిద్రులుగా మిగిలిపోతారా?

కుల దోపిడీ మాయల ఫకీరులను తరిమి కొట్టండి!

దేశం గాని దేశానికి చెందిన
సర్ ఆర్థర్ కాటన్ చేత బ్రిటిష్
వారు నూట దెబ్భైపై చిలుకు
సం.ల క్రితం గోదావరి కృష్ణా
నదుల మీద ఆన కట్టలు కట్టి
పంట కాలువ వ్యవస్థలు నిర్మించి
కరువు కాటకాల తో అల్లల్లాడే
కోస్తా జిల్లాల ను డెల్టా జిల్లా లుగా
చేసి ......

ఆ వెనువెంటనే స్కూళ్లు, కాలేజీలు
ఏర్పాటు చేసి రైతు బిడ్డ లందరినీ
విద్యా వంతులను గావిస్తే......,

మీరు మద్రాస్, కర్నూలు ,
హైదరాబాద్ లకు పోయి
అక్కడ అభివృద్ధిని గా విస్తే
చివరకు జరిగిన దేమిటి ?

రాష్ట్ర నడిబొడ్డున అమరావతిని
రాజధాని గా
సీమ ప్రాంతానికి చెందిన
చంద్ర బాబు ఏర్పాటు గావిస్తే ....,

రైతులు ప్రపంచం లో ఎక్కడా లేని
విధంగా తమ భూములు
రాజధాని కోసం ఇస్తే....

అక్కడ రాజధాని ఏర్పాటును
సహించ లేని దుష్ట కుల
శక్తుల మాయా జాలా నికి లోనయి
ఒక రాజధాని ఏర్పాటు కూడా
చేసుకోలేని చవటలుగా ..
కుల దెయ్యం పట్టిన దరిద్రులుగా ,
అనాగరికులుగా ...
ప్రపంచంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారా ?

నూట దెబ్భై సం.లు క్రితం బ్రిటిష్
వారి కి వున్న అభివృద్ధి ఆకాంక్ష
ఈనాడు నదుల వనరులు ,శక్తి వంత మైన రైతాంగం, స్కిల్ డ్ వర్క్ ఫోర్స్ , సాఫ్ట్ వేర్ ఇంజనీర్ లు
అత్యధికంగా ఉన్న మన ఆంధ్ర జాతి
ఒక రాజధాని కట్టుకోలేని ,....
పోలవరం ప్రాజెక్ట్ నిర్మించుకోలేని
దుస్థితా?

ఇక ఆంధ్ర జాతి, ఆంధ్ర ప్రాంతం
వెనక్కు పోవటానికి ఏ ఒక్క రూ
కారకులు కావద్దు !

ఆధునిక చరిత్ర లో భారత్‌లో
నీటి కొరత లేని, వరద ముంపు
లేని అమరావతి మహా నగర
ఏర్పాటు మన తెలుగు గడ్డ మీద
ఇకనైనా జరిగేలా ఆంధ్రలో నీ ప్రతి
ఒక్కరు ఆలోచించి రేపు జరుగబోయే ఎన్నికలలో తెలుగు దేశము జనసేనలకు ఓటు వేసి
ఘన విజయం చేకూర్చాలి!

ఆంధ్ర తేజం నింగి కెగరాలి ...!
జాగ్రత్తండీ..... జాగ్రత్త !!

- జి వి రామ్ ప్రసాద్, విజయవాడ

# దేశం గర్వించతగిన నాయకుడు చంద్రబాబు

(నారా చంద్రబాబు జన్మదినం సందర్భంగా ప్రత్యేక వ్యాసం)

**తాను నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి చరిత్ర సృష్టించి చారిత్రక అవసరాలు తీర్చగలిగిన వారు కోటికొక్కరే వుంటారు.అటువంటి వారిలో నారా చంద్రబాబు ఒకరు.ప్రజాసంక్షేమమే పరమావధిగా అధికారంలో వున్నా,ప్రతిపక్షంలో వున్నా స్థిత ప్రజ్ఞతతో ఒక ప్రత్యేక జీవన సరళి అనుసరిస్తున్న వ్యక్తి చంద్రబాబు. సమస్యలను సానుకూలంగా,సవాళ్లని అవకాశాలుగా తీసుకొని అడ్డంకులను ఎదిరించి,అవరోధాలను ఎదుర్కొని ,ఆధునికతని పుణికి పుచ్చుకొని ముందుకు సాగుతున్న నాయకుడు.**

నాలుగున్నర దశాబ్దాల నాడు తొణికసలాడిన ఉత్సాహమే, ఏడు పదులు దాటిన వయస్సులోను అదే ఉత్సాహం వురకలేస్తుంది ఆయనలో. ఈ వయస్సులోను విశ్రాంతి తీసుకోవాలన్న ఆలోచన వుండదు.అధికారం అనుభవించడంకోసం కాకుండా, ప్రజలకోసం ఆహరహం శ్రమించడం కోసమని విశ్వసించే అరుదైన నాయకుడు.భావితరాల శ్రేయస్సు కోసం నిరంతర ఆలోచనలతో విన్నూత్న ప్రణాళికలను రూపొందించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకొన్న కార్యదక్షుడు.

తన దార్శనికతతో తెలుగు జాతి భవితను తీర్చిదిద్దడమే కాకుండా సరికొత్త విధానాలతో నవ్యచరిత్రకు నాంది పలికి దేశరాజకీయాలలో ప్రత్యేక గుర్తింపు పొందారు. సుస్పష్ట మైన ప్రణాళిక,దార్శనికత కలిగిన అతికొద్ది మంది నాయకుల్లో చంద్రబాబు ఒకరు. విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకొన్నచంద్రబాబు విశ్వ విద్యాలయంలోసామాజిక న్యాయం కోసం పోరాడి తొలి విజయం సాధించారు.

1978 లో చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజక వర్గం నుండి పోటీ చేసి గెలుపొంది మార్చి15 న శాసనసభ్యుడిగా చట్టసభలోమొట్టమొదటి సారి అడుగు పెట్టారు. విద్యార్థి నాయకుడినుంచి రాష్ట్ర పరిపాలనా సారధి వరకు రాజకీయాల్లో ఎదగాలనుకొనే వారికి ఆదర్శ నాయకుడు చంద్రబాబు.ఈ రోజు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారత రాజకీయాలలోఅందరికంటే అనుభవజ్ఞుడైన సీనియర్ రాజకీనాయకుడు కూడా చంద్రబాబు.

ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మూడు దఫాలు మంత్రిగా,దాదాపు తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రి గా,మరో పదేళ్లు ప్రతిపక్షనాయకుడుగా,విభజన అనంతరం నవ్యాంధ్రకి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా,ఇప్పుడు నవ్యాంధ్రకి ప్రతిపక్షనాయకుడిగా సుదీర్ఘకాలం ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న నాయకుడు చంద్రబాబు.

### ఆంధ్రాభ్యుదయం చంద్రబాబుకే సాధ్యం!

చంద్రబాబు దేశం గర్వించ తగిన నాయకుడు .భారత దేశపు గొప్ప క్రాంత దర్శుల్లో ఒకరు,గొప్ప క్రియా శీలిగా,ప్రగతి సాధకునిగా,ప్రేరణ శక్తిగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానాయకుడు చంద్రబాబు.పదవి అంటే భాధ్యత,మరింత వినయంతో కూడిన కర్తవ్య పాలన అని నమ్మే,చెప్పే,ఆచరించే నాయకులు ఎవరు వున్నారు?

ప్రజలే ముందు,ప్రజలే ముఖ్యం అని అధికారులకు పిలుపు ఇచ్చేవారు ఎవరున్నారు?పాలనలో నియమ నిబంధనల గురించి చెప్పే నాయకులే గాని, పాలనలో మానవీయత మరవొద్దని చెప్పిన ఆదర్శ నేత ఎవరు ?చంద్రబాబు తప్ప. నేడు ఎవరు అవునన్నా,కాదన్నా ఆంధ్రాభ్యుదయం చంద్రబాబుకే సాధ్యం.

దేశాభివృద్ధి కానీ,రాష్ట్రాభివృద్ధి కానీ స్వార్ధ, సాధారణ, అల్పులు, అసమర్ధులతోసాధ్యం కాదు. వ్యక్తిత్వం, అంకితభావం,నిబద్ధత,నిరంతర శ్రమ, పట్టుదల, ప్రజాదృక్పథం, దూరదృష్టిగల నాయకుల తోనే ప్రజా భివృద్ధి, రాష్ట్రాభివృద్ధి సాధ్యం.చంద్రబాబు లాంటి నాయకుడు రాష్ట్రానికే కాదు దేశానికి కూడా అత్యవసరం.పరిపాలన అంటే కేవలం ప్రజలకు తాయిలాలు పంచడం,బటన్లు నొక్కడం కాదని,వారికి బతుకు మార్గం చూపాలని చంద్రబాబు మనసా,వాచా, కర్మణా నమ్ముతారు.చేస్తారు.


ప్రజలకు చేపలు పట్టి ఇవ్వడం కాదు, చేపలు పట్టడం నేర్పిస్తే వారు బతకడమే కాకుండా,రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారు అనేది చంద్రబాబు సిద్ధాంతం. కాబట్టి చంద్రబాబును రక్షించుకోవాల్సిన భాధ్యత ఆంధ్రులదే.తమ భాధ్యతను నిర్వర్తించే క్రమంలో అత్యంత అప్రమత్తంగా వుండాలి.అందరి కోసం ఒక్కడు చంద్రబాబు.నేడు ఆ ఒక్కడి కోసం అందరూ నిలవడమే పరస్పర భాధ్యత.

ఆనాడు విభజన గాయం మిగిల్చిన గందర గోళంలో కూడా ధైర్యం కోల్పోకుండా అయిదుకోట్ల ప్రజలకు చంద్రబాబు వెన్నంటే నిలిచారు. దిక్కు తోచక అనాధలా మిగిలిన అవశేషాంధ్రప్రదేశ్ ని అక్కున చేర్చుకొని పునాదులు సైతం నేలమట్టమైన నవ్యాంధ్రా నిర్మాణానికి నడుంకట్టి నిలబెట్టిన నాయకుడు చంద్రబాబు.అన్నీ వ్యవస్థలను పునాదుల నుండి పునర్నిర్మించ వలసిన పరిస్థితులలో ఆ మహానిర్మాణా నికి పునాది రాయి అయ్యారు ఆయన .

అందరి పునాదికోసం పునాది రాయి అయి ఒక్క డుగా నిలిచిన నాయకుడు.రాష్ట్ర విభజనతో రోడ్డున పడ్డ తెలుగుజాతికి మళ్ళీ పూర్వ వైభవం తెచ్చేందుకు అహెూ రాత్రులు శ్రమించారు ఆయన. నవ్యాంధ్రా ఏర్పడిన రెండేళ్ల వ్యవధిలోనే రెండంకెల సుస్థిర వృద్ధి సాధించడం అపూర్వం.చంద్రబాబు దీర్ఘకాలం అదికారంలో కొనసాగి వుంటే హైదారాబాద్ వంటి నగరాన్ని నవ్యాంధ్రలోను నిర్మించేవారు.విశాఖ పట్నాన్ని ఒక సిలికాన్ వ్యాలీగా,అమరావతిని సకల విద్యలకు కాణాచిగా, తిరుపతి శ్రీ సిటీని ఒక పారిశ్రామిక హబ్ గా మార్చే వారు.

### దేశంలో అద్భుత అడ్మిని స్ట్రేషన్.. పాలనా దక్షుడు!

1995 సెప్టెంబర్1న ముఖ్యమంత్రిగా చంద్రబాబు భాధ్యతలు చేపట్టిన తర్వాతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం ఆరంభమైంది.1995 నుండి 2004 వరకు పరిపాలనలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది.పారిశ్రామికాభివృద్ధికి ఉపాది అవకాశాలను విస్తారంగా కలిగించిన ఘనత చంద్రబాబుదే.పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు ఆకర్షించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాక అనేక రాయితీలు ప్రకటించారు.



అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్ ను ఒక ఆదర్శ వంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దెందుకు 1998 లో స్పష్టమైన విజన్ 2020 డాక్యుమెంటు ను రూపొందించి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారు. విజన్ 2020 డాక్యుమెంట్ కు అనుగుణంగా ప్రభుత్వ పాలసీలు,కార్యక్రమాలు రూపొందించి సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధిని పరుగులు తీయించారు.. రాష్ట్ర సమగ్రాభివృద్ధిని స్వప్నించి పాలించిన నాయ కుడు, దేశంలో అద్భుత అడ్మిని స్ట్రేషన్ కు అర్ధమించిన పాలనా దక్షుడు, రైతులకోసం రైతు బజార్ లను సృష్టించిన సృజన శీలుడు,మహిళా స్వావలంబన కై డ్వాక్రా సంఘాల సృష్టికర్త చంద్రబాబు.

ఐటీకి ఆద్యుడు. జన్మభూమి,ప్రజల వద్దకు పాలన,వివిధ వర్గాల ప్రజలకోసం ఎన్నో పథకాలు అమలు చేసిన నాయకుడు. ఎస్సీల కోసం ఎస్సీ వర్గీకరణ,ఎస్సీ కమిషన్ పునద్ధరణ,మహిళల కోసం రుణ మాపి ఇలా ఎన్నో పథకాలను అమలు చేసిన నాయకుడు చంద్రబాబు.అందరు భయపడే రోజుల్లో ఆర్ధిక సంస్కరణలు బహిరంగంగా సమర్ధించి సంస్కరణలు అమలు చెసి సంపద సృష్టికి బీజం వేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ప్రాతి పదికగా ఎంచుకొన్నారు.ఐటీ రంగంలో చంద్రబాబు తీసుకొన్న సాహసోపేతమైన నిర్ణయానికి చొరవకు తార్కాణం మాదాపూర్ హైటెక్ సిటీ నిర్మాణం.

కేవలం ఏడాదిన్నరలోపే హైటెక్ భవన నిర్మాణం పూర్తి చేసి ఐటీ ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. చంద్రబాబు కృషితో ఏర్పడిన హైటెక్ సిటీ వల్ల వచ్చిన సాఫ్ట్ వేర్ ఎగుమతులే ఈ రోజు తెలంగాణా రాష్ట్ర రెవెన్యూలో సింహభాగాన్ని ఆక్రమిస్తున్నాయి.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి ఏమి తెలియని రోజుల్లో హైదారాబాద్ లో ఐటి రంగాన్ని అభివృద్ధి చెయ్యడం చంద్రబాబుకే సాద్యమైంది.

### ఐటీ విప్లవ సాధకుడు,సైబరాబాద్ నగర నిర్మాణం

ఐటీ కేంద్రంగా హైదారాబాద్‌ను అభివృద్ధి చెయ్యడం వరకే ఆయన పరిమితం కాలేదు.ఐటీ ని ఉపయోగించుకొని పరిపాలనా రంగంలో సంస్కరణల వేగాన్ని పారదర్శకతను ఏ విధంగా తీసుకు రావచ్చునో చంద్రబాబు అమలు చేసి చూపారు.ఆధునిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రపంచపటంలో ఆయన గుర్తింపు తెచ్చారు.ఎలక్ట్రానిక్ పరిపాలన,సుపరిపాలనతో హైటెక్ ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు జనంలో ముద్ర పడింది.

1998లో హైటెక్ సిటిని నిర్మించిన సౌధం ఫలితంగా హైదరాబాద్ ను సాఫ్ట్ వేర్ రంగానికే తలమానికంగా నిలిచింది. హైటెక్ సిటీ నిర్మాణంతో సైబరాబాద్ అనే ఒక శివారు నగరమే నిర్మితమైంది అంటే చంద్రబాబు పాలనా ఫలితమే అని చెప్పాలి. ఐటీ ఇండియన్ ఆఫ్ ది మిలినీయంగా ప్రసిద్ధి పొందిన చంద్రబాబు ఖ్యాతి ఎలాంటిదో అర్ధం అవుతుంది. భారీ వేతనాలతో కూడిన లక్షలాది ఉద్యోగాలు,ఏటా వేలకోట్ల రూపాయల ఐటి ఎగుమతులు సాధ్యమయ్యాయి అంటే ఆనాడు చంద్రబాబు కృషే కారణం.

హైదరాబాద్ ఐటి హబ్‌గా మారడానికి చంద్రబాబు కృషే బెంగుళూరు,ముంబై తో పోటీపడి ఐటి రంగాన్ని హైదరాబాద్ ఆకర్షించడాన్ని చంద్రబాబు చూపిన చొరవే కారణం. చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు యావత్ భారతదేశాన్నే కాక ప్రపంచ ఆర్ధిక నిపుణులను ఆకర్షించాయి. హైదరాబాదులో అంతర్జాతీయ బిజినెస్ స్కూల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటు,రోడ్ల విస్తరణ,కొత్త రోడ్ల నిర్మాణం,గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రోడ్లకు రూపకల్పన వంటి కార్యక్రమాలతో రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించారు.

ప్రాధమిక విద్య మొదలుకొని ఉన్నత విద్య కొరకు ఎనలేని ప్రోత్సాహం అందించారు.చంద్రబాబు దేశం గర్వించ తగిన నాయకుడని,ఆయన వల్లే హైదరాబాద్‌లో సాంకేతిక రంగం విస్తృతంగా అభివృద్ధి చెందిందని, ఆయన వల్లే తాము ఐటీ ఉద్యోగులుగా ఇప్పుడు సౌకర్యవంతమైన జీవనం గడుపుతున్నాం అని, ఇప్పుడు దేశ విదేశాల్లో మన ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారంటే అది ఆయన విజన్ వల్లే జరిగిందని, తెలుగు రాష్ట్రాల్లో పేదరికం తగ్గి అనేక కుటుంబాలు ఆనందంగా బతకడానికి చంద్రబాబు ప్రధాన కార కుడని ,చంద్రబాబు విజన్‌తో ప్రపంచ వ్యాప్తంగా లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని,దాదాపు 32 వేల బిలియన్ డాలర్ల ఐటీ ఎగుమతులు జరుగుతున్నాయంటే, చంద్రబాబు విజన్ మూలంగానే సాధ్యమైందని, ఆయన తెచ్చిన సాంకేతిక విప్లవాన్ని ప్రపంచ దేశాలు కూడా అమలు చేస్తున్నాయి అంటున్నారు ఐటీ ఉద్యోగులు.

చంద్రబాబు హయాంలో హైదరాబాద్ లో ఎంసీ హెచ్ ఆర్ సి,హైటెక్ సిటీ,హైటెక్స్ వంటి ప్రగతి పాదు కలతో పాటు,నెక్లె స్రోడ్,శిల్పారామం, తారామతి, బారాదరి,కేబీఆర్ పార్క్,సంజీవయ్య పార్క్,ఎన్టీఆర్ పార్క్,లుంబిని పార్క్,జలవిహార్,వంటి ఎన్నో అధునాతన పర్యాటక ప్రదేశాలు ఏర్పాటు అయ్యాయి. హైదరాబాద్ దేశంలో ప్రధాన విద్యా కేంద్రమైంది.వైద్యరంగం అభివృద్ధి చెందింది.

### శిధిలమైన నవ్యాంధ్రను శిఖరాగ్రానికి చేర్చిన ఘనత చంద్రబాబుదే!

కారు చీకట్ల లోనూ కర్తవ్య పాలన చేసి శిధిలమైన నవ్యాంధ్రను అయిదేళ్లలో శిఖరాగ్రానికి చేర్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో తానె మొదటి కూలీనంటూ పరి పాలన ప్రారంభించిన చంద్రబాబు ఒక్క రోజు కూడా విశ్రమించ కుండా దార్శనికతతో భవ్య భవితకు బలమైన పునాది వేశారు. కష్టాల సుడిగుండంలో వున్న రాష్ట్రాన్ని ఒడ్డుకు చేర్చడానికి ఒక కర్మ యోగిలా కార్యాచరణకు శ్రీ కారం చుట్టారు. కూర్చోవడానికి కుర్చీ లేదు,సమావేశాలకు వేదికలు లేవు.హెూటళ్ల లో సమావేశాలు, బస్సులో పడుకొని పరిపాలన సాగించి కూడా ఐదేళ్లలోనే ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి బాట పట్టించారు.

బలవంతంగా సమస్యల సుడిగుండంలోకి నెట్టబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం, ప్రజలు తనమీద పెట్టుకున్ననమ్మకాన్ని నిలబెట్టడం కోసం ఐదేళ్లు అవిశ్రాంతంగా శ్రమించారు చంద్రబాబు. రాజధాని లేదు, ఆర్ధిక వనరులు లేవు, కేంద్ర సాయంలేదు. ప్రతిపక్షాల అడ్డంకులు, ప్రకృతి విధ్వంసాన్ని ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో పోరాడి రాష్ట్రాన్ని వెలుగుబాట పట్టించారు.

సామాజిక, ఆర్ధిక మనవాభివృద్ధి చూచికల ప్రాతిపదికన 2020నాటికి రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపి, ఆ తర్వాత 2029నాటికి భారత్ లో అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని నిలపాలన్న లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు రచించారు. ఆర్ధిక ఇబ్బందులు వెంటాడుతున్నా సంక్షేమ పథకాలు అమలులో దేశంలో ఆంధ్రప్రదేశ్ ని ఆదర్శంగా నిలిపారు.నిరుపేదలు, రైతులు, మహిళలు, కార్మికులు, దళితులు ఇలా అన్ని వర్గాల జీవనాన్ని గుణాత్మకంగా మార్చేందుకు బృహత్తర లక్ష్య సాధన కోసం విలక్షణమైన ఎన్నోసామాజిక పథకాలకు శ్రీకారం చుట్టారు.

బడుగుల బతుకుల్లో భాగ్యోదయం కల్పించేందుకు 100కి పైగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలిచారు చంద్రబాబు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి రాష్ట్రానికి కరువు రహిత రాష్ట్రంగా మార్చాలన్న ధృఢ సంకల్పంతో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిగత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగాదాదాపు రూ.67వేల కోట్లు ఖర్చు చేశారు. దశాబ్దాలుగా కాగితాలకే పరిమితమైన పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తిచేశారు.

ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసి గోదావరినీళ్లు నవ్యాంధ్ర నలుమూలలకు పారించి నల్ల రాయిని కూడా నల్ల రేగడిగా మార్చాలని కలలు కన్నారు.అచేతనంగా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారో లేదో అన్న సందేహాలు ఉన్న పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి దేశంలోనే వ్యాపార అనుకూల రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ను మొదటిస్థానంలో నిలిపారు.

ఏపీ ఇన్వెస్ట్ మెంట్ అండ్ డెవెలప్ మెంట్ చంద్రబాబే ఆంధ్రప్రదేశ్ పెట్టుబడి!

చంద్రబాబు నాయుడు ప్రజాహితానికి సంభం ధించి రేపటి ఆలోచన ఏదైనా నిన్ననే స్వప్నించి నేడే అంది పుచ్చుకొనే నాయకుడు, దార్శనికుడు. అటువంటి ఆదరవంత మైన నాయకుడు.ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఐఎస్ బి మొదలుకొని ఎన్నో సంస్థలను ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లించిన చాతుర్యం చంద్రబాబుది. ఆయన హయాంలో సాధిం చిన గ్రోత్ ని, చూపించిన ఫలితాలు ఏ కొలతతో కొలవగలం?

ఎక్కడికక్కడ ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసి మిగతా రాష్ట్రాలు కళ్లు తెరిచే లోపే చేతిలో లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలతో వాటికి అందనంత దూరంలో అవకాశాలను అందిపుచ్చుకొన్నది ఆంధ్రప్రదేశ్. పెట్టుబడుల ఫలితాల వెనక చంద్రబాబు కునుకులేని కఠోర శ్రమ ఉంది.ఇండియన్స్ మనసు పెట్టి 18 గంటలు కూడా కష్టపడతారని తెలుసు.కానీ ఓ స్టేట్ కి సీఎంగా ఉన్న వ్యక్తి కూడా అంతకంటే ఎక్కువ శ్రమపడతారని ఊహించలేదంటూ ఏర్ బస్ ఛైర్మన్ ఇచ్చిన కాంప్లిమెంట్ ఒక్కటి చాలు ఏపీలో చంద్రబాబు పనితీరు ఏ స్థాయిలో ఇంప్లిమెంట్ అవుతోందో చెప్పడానికి.

కరువు జిల్లా అనంతపురంలో ని పెనుగొండలో పరిశ్రమ పెట్టేలా ఒప్పించారు చంద్రబాబు.కియా మోటార్స్ ను తమిళ నాడులో పెట్టమని ఒప్పించడానికి రెండేళ్లు పడితే దానిని తిరిగి ఆంధ్రప్రదేశ్ కి మళ్లించడానికి చంద్రబాబు రెండు గంటల్లో సాధిం చారని మేనేజింగ్ డైరెక్టర్ కన్నన్ రామ స్వామి అన్నారు. కొత్త రాష్ట్రంలో ఏపీలో పరిస్థితులు కుదురు కోలేదు. ఇటు పాతుకుపోయిన హైద్రాబాద్ తోనూ అటు ప్రపంచస్థాయి సౌకర్యాలున్న కర్ణాటక, తమిళ నాడులతోనూ పోటీ అంత సులభం కాదు.

ధార్వాడ్, మైసూర్, మంగుళూరు లాంటి ఎక నామిక్ జోన్స్‌తో పోలిస్తే ఏపీ ప్రయాణించాల్సిన దూరం చాలా వుంది. ఆ పరిస్థితుల్లో కొత్తగా పెట్టు బడుల్ని ఆకర్షించడమే కాదు,ఆ రాష్ట్రాల కన్నా ఏపీ ఏ రకంగా మెరుగో నిరూపిస్తూ చాతుర్యం చూపించారు చంద్రబాబు.

### జాతీయ రాజకీయాల్లోనూ కీలక పాత్ర!.

నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ఎన్టీఆర్ కేంద్ర పెత్తనానికి ఎలా కళ్ళెం వేశారో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు,ఆ తర్వాత ఎన్డీఏ ఏర్పాటుకు అంకురార్పణ చేసినవారిలో చంద్రబాబుదే కీలక పాత్ర.,కాంగ్రెస్,బి జె పి లకు ప్రత్యామ్నాయంగా అది రెండు సార్లు అధికారంలోకి రావడానికి చంద్రబాబు అంతే కృషి చేశారు. ఇద్దరు ప్రధాన మంత్రులు ,రాష్ట్ర పతి,ఉప రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవులకు అభ్యర్థుల ఎంపిక లో చంద్రబాబు కీలక పాత్ర పోషించారు.

కావునా ఎవరు ఏమన్నా ఆంధ్రాభ్యుదయం చంద్రబాబుకే సాధ్యం. గడిచిన అయిదేళ్లుగా వైసిపి ప్రభుత్వం అసమర్ధ, ప్రజావ్యతిరేక విధానాలపై గాంధేయ మార్గంలో ఏడు పదులు దాటిన వయస్సు లోనూ ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తన వయసును, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా నిత్యం ప్రజల కోసం రాజీలేని పోరాటం చేస్తున్నారు ఆయన.జాతికోసం,ప్రగతి కోసం 46 ఏళ్లుగా నిరంతరం శ్రమిస్తున్నఆ మహా నాయకుడు చంద్రబాబు గార్కి తెలుగు ప్రజల తరపున,ప్రపంచ వ్యాప్తంగా వున్న కోట్లాది అభిమానుల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

-నీరుకొండ ప్రసాద్
రాజకీయ విశ్లేషకులు


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144